సంపుటి : 1 డిశంబర్ 2009 సంచిక : 4

# అద్భుతఘడియ

మాసపత్రిక

Adhbhuthaghadiya

"…. మనకు (మానవాళికి)
(దైవ) కుమారుడు (లోకరక్షకుడు)
అనుగ్రహింపబడెను" (యెషయా 9:6)



## బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్‌గారు, వారి కుటుంబ సభ్యులచే మీకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు

*May God Bless you and of yours on the Christmas Day and all through the NEW Year*



## పశ్చిమగోదావరిజిల్లా నందిగూడెంలో ఆల్‌నైట్ ప్రేయర్‌లో డా॥ శాంతవర్ధన్‌గారి పరిచర్య - పరిశుద్ధాత్మ ప్రభంజనం



ఆహ్వానం



శ్రీమతి సినా శాంతి గారిచే ప్రార్థనలు



2010 [illegible] క్యాలెండర్ల విడుదల



[illegible]











## డా॥ శాంతవర్ధన్‌గారిచే విజయవాడలో మహిమాన్వితసభ



[illegible] శాంతవర్ధన్‌గారిచే
[illegible] పరిశుద్ధాత్మ ప్రార్థనలు





పరిశుద్ధాత్మ ప్రభంజనం - కన్నీటి ప్రార్థనలు



ప్రత్యేక ప్రార్థనలు

# అద్భుతఘడియ

Volume-4, Dec. 2009

Chief adviser



అడ్రస్:
**అద్భుతఘడియ**
**మాస పత్రిక**
**పోస్ట్‌బాక్స్ -306**
**హెనా మేన్షన్స్**
**222, కన్నావారితోట 4వ లైను,**
**గుంటూరు - 522004.**
A.P. ఇండియా

సంవత్సర చందా రూ. 200/-లు.
విడిప్రతి రూ. 20/-లు

## సంపాదకీయ శుభసందేశం



మన ప్రభువైన యేసుక్రీస్తు వారి ఘనమైన నామంలో మన అద్భుతఘడియ పత్రికా పాఠకులందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు!

మన పత్రిక వేలాదిమందికి దీవెనకరంగా వున్నట్లు ముఖ్యంగా సత్యసాక్ష్యాలు అనేకమంది అన్యులను ఆకర్షిస్తున్నట్లు, దైవజనులు శాంతవర్ధన్‌గారి స్వీయ అనుభవాలను 'శక్తిచేత కాదు బలముచేతకాదు' అందరినీ ఆకర్షిస్తున్నట్లు మాకర్థమవుతోంది.

మిక్కిలి ప్రమాదకరమైన పరిస్థితుల్లో వున్న నాగాలాండ్ రాష్ట్రం లోని దీమాపూర్ నగరంలో, మణిపూర్ రాష్ట్రంలోని ఇంఫాల్ నగరంలో దైవజనులు శాంతవర్ధన్‌గారు తమ బృందంతో వెళ్లి గొప్ప పరిచర్య జరిగించి వచ్చారు. ఫోన్‌లో వారి ప్రార్థనల ద్వారా కూడా దేవుడు గొప్ప అద్భుత కార్యములను జరిగిస్తున్నారు. ఇందునుబట్టి మేము బహుగా దేవుని స్తుతిస్తూ అతిశయిస్తున్నాం.

ఇకపై ప్రతినెల క్రమంగా మొదటి శనివారం హైదరాబాద్‌లో క్రమంగా ప్రార్థనా కూడిక జరిగించాలని దైవజనులు శాంతవర్ధన్‌గారు నిర్ణయించారు. దీనికోసం హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో వుండే దేవునిబిడ్డల సహాయసహకారాలు మాకెంతైనా అవసరం. అలాగే విజయవాడలో ప్రతి మూడవ శనివారం సాయంత్రం ప్రార్థనను Press Club కు మారుస్తున్నాం. నూతన సంవత్సరంలో మరింత వినూత్నంగా మన అద్భుతఘడియ పత్రికను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నాం. ప్రార్థించండి.

ఇట్లు - మీ ఎడిటర్ , **షాలి**

**అత్యవసర ప్రార్థనా అక్కరలకు ఫోన్లు (0863) 2354536, సెల్ : 9848113886**

## ALL NIGHT PRAYER & WORSHIP SERVICE సంపూర్ణ రాత్రి ప్రార్థనారాధన

### ఏ భేదములేక అందరికి ప్రేమ పూర్వక ఆహ్వానం

**మరచిపోకండి! డిశంబర్ 12 (మళ్లీ జనవరి 9 రాత్రి) రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

**ALL NIGHT PRAYER కొరకు గుంటూరు కన్నావారితోటలోని ఎల్లద్దాయ్‌చర్చ్‌కి రావడం!**

**ప్రతి ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కూడా ఆరాధన గుంటూరు ఎల్లద్దాయ్ చర్చిలో జరుగుతుంది. ఈ ఆరాధనలన్నిటిలో దైవజనులు శాంతవర్ధన్‌గారు యితర దైవసేవకులు, ప్రార్థనాయోధులు పాల్గొని దైవసందేశాలిచ్చి ఏ భేదమునూలేక వచ్చిన ప్రతి వాక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. డిశంబర్ 19 (మళ్లీ జనవరి 16) (విజయవాడ ప్రభోధ బుక్‌సెంటర్‌లో మహిమాన్విత సభ C.S.I. ఆడిటోరియంలో) రాత్రి గం. 7-30 ని.ల నుండి రాత్రి గం. 10-30 ని.ల వరకు జరుగుతుంది.**

**ముఖ్య గమనిక: 2010 జనవరి 16వ తేది విజయవాడ మహిమాన్వితసభ ఇక ప్రతి 3వ శనివారం సాయంత్రం 6 గంటల నుండి విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో (హోటల్ ఐలాపురి వెనుక) జరుగును.**

**వివరాలకు ; డా॥ జేకె 9849819094, 9848113886**

**ముఖ్య గమనిక** పరిచర్యకోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో క్రింది అడ్రసుకు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్ పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,
కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.

ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.

ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10145262311**

గుంటూరు S.B.I. నగరంపాలెం బ్రాంచి నంబర్ **4104** అకౌంట్ హోల్డర్ **M.S. శాంతవర్ధన్**



# క్రిస్మస్ సందేశం

రచన : **బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్**

# అమూల్యమైన క్రిస్మస్ పాఠాలు

## ★ నక్షత్రం యిచ్చే పాఠం

నేనొక తారను. వింతైన ప్రత్యేక నక్షత్రాన్ని. జ్ఞానుల దృష్టిని ఆకర్షించాను. వారిని లోక రక్షకుని చెంతకు నడిపించాను. కోటానుకోట్ల తారలలో నా ప్రత్యేక ఆకర్షణ నాకుంది. ప్రజలందరిలాగే జీవిస్తే సత్యాన్వేషణలో వున్న జ్ఞానులను మనం ప్రభుని వద్దకు ఎలా ఆకర్షించగలం. We must be special. అలాంటి విశిష్టమైన ప్రత్యేకత మనలో వుండాలంటే ప్రభుని మహిమ మనలో ప్రకాశించాలి. సామాన్యమైన జలం ప్రభుని కటాక్షవీక్షణంతో ఆయన దివ్యవాక్కుతో కానా విందులో మధురమైన, ఎర్రగా తళతళలాడ్తూ బహుగా ఆకర్షించే తీయని, ప్రశస్థమైన, విలువైన ఖరీదుగల అమూల్య ద్రాక్షారసంగా మారిపోయింది. అలాగే క్రీస్తు ప్రభుని ఆత్మాభిషేకంతో మన జీవితాలు వొక ప్రత్యేకతను సంతరించుకుంటాయ్. మన వద్దకు ముందు ప్రజలు ఆకర్షింపబడ్తారు. వారిని మనం ప్రభుని వద్దకు నడిపించాలి.

**"బుద్ధిమంతులైతే ఆకాశమండలములోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు. నీతిమార్గము ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరమును ప్రకాశించెదరు"** (దానియేలు 12:3).



## దేవదూతలిచ్చే పాఠం

మహాపరిశుద్ధుని పరిచారకులం మేము. దేవుని నిరంతరం స్తుతించిపాడి కొనియాడ్తూ, సేవిస్తూ దేవుని ఆజ్ఞలను అనుసరించి మానవాళికి దేవుని సందేశాలనందించడం (మరియమ్మకు గాబ్రియేలు సందేశం), మేలుచేయడం, మానవులను దండించడం (బిలాము విషయంలో), దేవుని తీర్పును బట్టి అపరాధులను శిక్షించడం (నశింపచేయు దూత) ప్రభునిలో మరణించిన ప్రభుని బిడ్డలను పరదైసునకు కొనిపోవడం (లాజరు మరణించినపుడు దూతలతన్ని పరలోకానికి తీసికెళ్లారు) మొదలైన పనులు మేం చేస్తాం. ఒకప్పటి మా ప్రధాన దూత గర్వాంధత వలన, అహంకారాన్నిబట్టి అతనితో జతకట్టిన తిరుగుబాటుదారులైన దేవదూతలతో సహా పరలోకం నుండీ త్రోసివేయబడి పతనమై సైతానుగా మారిపోయాడు. మా దేవుని తరపున సాతానుశక్తులతో నిరంతర యుద్ధం చేసే పరలోక సైన్యసమూహాలము మేము. **దేవునికి సంపూర్ణ విధేయులుగా వుండటమే మా లక్ష్యం.**

**"యెహోవాయందు భయభక్తులుగలవారి చుట్టు ఆయనదూత కావలియుండి వారిని రక్షించును"** (కీర్తన 34:7).

## గొల్లలు నేర్పిన పాఠం

అమాయకులు. లోకం పోకడ తెలిసిన వారు కాదు. యెరూషలేం దేవాలయంలో బలుల నిమిత్తం గొర్రెపిల్లలను సిద్ధంచేసి, మేపుతూ, కాస్తూ వున్నవారు వారికే మొదటిగా లోకరక్షకుని జన్మవృత్తాంతం దేవదూతలచే వినిపించబడింది. కారణం యేసుప్రభువు 'దేవుని గొర్రెపిల్ల'గా మానవాళిపాపం నిమిత్తం సిలువలో బలికావడానికి వచ్చాడు కాబట్టి. ఇక జంతుబలులతో నిమిత్తం వుండదు. ఆయన వొక్క బలియాగంతో విశ్వమంతటికి ఉచిత రక్షణ వొనగూరుతుంది.

గొల్లలు రక్షకుని జన్మను విని ఆనందించడమే కాదు. ప్రభువే మనకీ సంగతి బయల్పరచాడని నమ్మి బెత్లెహేము వరకు త్వరపడి వెళ్లి బాలయేసుని చూసి తరించారు.

అంతేకాదు రక్షకుని గూర్చిన సంగతులను ప్రచురం చేయగా వాటిని విన్న ప్రజలు బహుగా ఆశ్చర్యపోయారు.

నీవు కూడా వ్యక్తిగతంగా ప్రభుని నమ్మి హృదయంలో చేర్చుకొని ఆయన రక్షణ వార్తను సిగ్గు బిడియం లేకుండా అనేకులకు చాటాలి. **"సీయోనూ, సువార్త ప్రకటించుచున్నదానా, ఉన్నతపర్వతము ఎక్కుము. యెరూషలేమూ,**

సువార్త ప్రకటించుచున్నదానా, బలముగా ప్రకటించుము భయపడక ప్రకటింపుమి - ఇదిగో మీ దేవుడు అని యూదా పట్టణములకు ప్రకటించుము" (యెషయా 40:9).

## జ్ఞానులు నేర్పిన పాఠం



సర్వ జ్ఞానాన్వేషికి మూలలక్ష్యం సర్వజ్ఞానియైన ప్రభుని కనుగొనడమే. అదే తమ జీవితలక్ష్యంగా కలిగిన వారే నిజమైన జ్ఞానులు. జ్ఞానులు యేసుప్రభుని పశుల పాకలో కాదు ఇంటిలో కనుగొన్నారు. ప్రభుని స్వరక్షకునిగా అంగీకరించిన విశ్వాసులు దేవుని ఇంటిలో (చర్చిలో) చేరి క్రమంగా దేవుని స్తుతించి ఆత్మతో, సత్యముతో దేవుని ఆరాధించే వారుగా వుండాలి. జ్ఞానులు బహు విలువైన కానుకలను ప్రభునికి సమర్పించినట్లు **మనం కూడా మన జీవితంలో అమూల్యమైన వాటిని ప్రభునికి (సేవకై) సమర్పించి వేయాలి.**

**"అప్పుడు మరియ మిక్కిలి విలువగల అచ్చ జటామాంసి అత్తరు ఒక సేరున్నర యెత్తు తీసికొని, యేసు పాదములకు పూసి తన తలవెండ్రుకలతో ఆయన పాదములు తుడిచెను; ఇల్లు ఆ అత్తరు వాసనతో నిండెను"** (యోహాను 12:3).



## కన్య మరియ నేర్పిన పాఠం

ఇంతవరకు లోకంలో కనీవినీ ఎరుగని సంఘటన కేవలం పరిశుద్ధాత్మ వలన వొక కన్య గర్భం ధరించటం. అటువంటి సంఘటన దేవుడు తన జీవితంలో జరిగిస్తానంటే కన్య మరియ అడ్డు చెప్పక దేవుని చిత్తానికి లోబడింది. తనను లోకం, ప్రధానం చేయబడిన యోసేపు, తన స్వంత ఇంటివారు సైతం అపార్థం చేసుకొని నిందిస్తారేమో అని కూడా భయపడక **ఎంతో ధైర్య సాహసాలతో ప్రభుని చిత్తానికై తన జీవితాన్ని సమర్పించింది. ప్రజలు తనను పూజించాలని కూడా ఆమె కోరుకొనలేదు. ఆమె ధన్యజీవి. త్యాగజీవి!**

**" దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మనియ్యలేదు"** (II తిమోతి 1:7).



## యువకుడైన యోసేపు యిచ్చిన సందేశం

యోసేపు కూడా ఉడికిపోయే యువరక్తం కలిగిన వాడే. తాను ప్రధానం చేసుకొన్న పడతి గర్భం దాల్చిందని విన్న వెంటనే ఆమెకు కీడు కలగజేయాలని చంపాలని తలపోయలేదు. రహస్యంగా విడనాడాలనుకున్నాడు. అయితే స్వప్నమందు ప్రభువు వలన భోదించబడి మరియను ఆదరించి లోకరక్షకునికి జన్మనిచ్చే వరకూ ఆమెను శారీరికంగా కాంక్షించక, తనకు హక్కు వుందని బలిమితో ఏ క్రియ చేయక ప్రేమతో ఆమెను బెత్లెహేమునకు తీసుకొని వెళ్లి సకల సపరిచర్యలను చేసి ధన్యుడయ్యాడు.

ఈకాలం యువకులైతే అనేకులు one way traffic love తో అమ్మాయిలను విసిగిస్తూ, ఆసిడ్ ముఖానపోస్తూ, కీడుచేస్తూ, చంపుతూ పిచ్చిచేష్టలు చేసే ఉన్మాదులుగా వున్నారు. **ఇట్టివారు యోసేపు జీవితంలోని మంచితనాన్ని, ప్రేమను, సహనాన్ని, దయాగుణాన్ని, సౌజన్యాన్ని పొందుకొనడానికే కృషిచేయాలి.**

**" కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే"** ( I కొరింథి 13:13).

## హేరోదు బ్రతుకు నేర్పిన పాఠాలు

సాతాను ప్రేరణను కలిగిన గర్వాంధుడు. తన సింహాసనం పోతుందేమోనని జ్ఞానులతో కపటపు మాటలు చెప్పిన వ్యక్తి. వారు దేవుని వలన భోదింపబడి అతని కుట్రనుండి, కుయుక్తి నుండి తప్పించుకున్నప్పుడు క్రోధ పరవశుడై అమాయకులైన పసిబాలురను వధింపచేసిన కర్కోటకుడు, నరకపాత్రుడు. విశ్వానికే రాజాధిరాజుగా జన్మించిన బాలయేసుని దర్శించి పూజించి తరించాల్సిన వాడు దేవునికి విరోధంగా వ్యవహరించి నశించి పోయాడు. మనం ఆరీతిగా ఆలోచించి దేవునికి వ్యతిరేకంగా వ్యవహరించి నశింపకుందుము గాక!

**"నీకు విరోధముగా రూపింపబడిన ఏ ఆయుధమును వర్ధిల్లదు"** (యెషయా 54:17)

# సత్యసాక్ష్యాలు

## గుంటూరులో యివ్వబడిన బహిరంగ సాక్ష్యాలు

### ఘోరమైన కష్టపరిస్థితి - నెరవేరిన ప్రవక్త ప్రవచనం - జరిగిన మహాద్భుతం



**శ్రీ జాన్ రమణారావ్, చెన్నై**

నాపేరు జాన్ రమణారావ్. మేము వొకప్పుడు అన్యులం. క్రీస్తును నమ్ముకున్నాం. నేను సింగపూర్‌లో వ్యాపారం చేసేటప్పుడు నాకు స్వంతగా అయిదారు కార్లుండేవి. అప్పట్లోనే 3 కోట్ల రూపాయలు విలువచేసే గృహాన్ని మద్రాస్‌లో నిర్మించాను. ఇద్దరు కుమారులను, ఇద్దరు కుమార్తెలను లండన్‌లో వుంచగలిగాను. ఆంధ్రలో M.B.B.S. చదివిన నా కుమార్తె లండన్‌లో M.S. చేయగలిగింది. కానీ అకస్మాత్తుగా నాకు వ్యాపారంలో విపరీతమైన కష్టాలు కలగడంతో ఏమిలేని స్థితిలో పడిపోయాను.

అన్నీ పోగొట్టుకున్నాం. నా ఇద్దరు కుమార్తెలు ఇండియాకు వచ్చేశారు. పెద్ద పెద్ద భక్తులు దినకరన్ గారు, పాల్‌గారు వీరందరితో యింకా అనేక మంది గొప్ప గొప్ప భక్తుల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేయించుకున్నాం. సంవత్సర సంవత్సరానికి నా ఆర్థిక స్థితి బహుగా క్షీణించిపోయింది. అప్పుల వారి బాధ అధికమై పోయింది. కనీసం ఒకప్పుడు భాగ్యవంతున్ని కాబట్టి లక్షలాదిరూపాయల కట్నం కావాలని నా డాక్టర్ కుమార్తెను పెండ్లి చేసుకోవడానికి వచ్చిన వారు డిమాండ్ చేయడం ప్రారంభించారు. ఇక మా పాపకు జీవితంలో పెళ్లి కాదేమో యిక మా జీవితాలు ముగిసిపోతే బాగుంటుందన్న Depression లోనికి వచ్చాము.

ఇటువంటి సందర్భంలో ప్రభువు మాకు శాంతవర్ధన్‌గారిని చూపించారు. ఎంతోమంది భక్తుల దగ్గర ప్రార్థనలు చేయించుకున్నాం. వొకసారి వీరి దగ్గరికి కూడా వెళ్లొస్తే మంచిదని ముందు వారికి ఫోన్ చేస్తే శాంతవర్ధన్‌గారు ఎంతో ప్రేమతో ఆదరణ పలుకులు పలికి ప్రార్థించి గుంటూరులో జరిగే All night prayerకు 7 సార్లు వస్తే అద్భుతం జరుగుతుందని సెలవిచ్చారు.

నాకు స్వంత కారు కూడా లేదు కాబట్టి మద్రాసు నుండి గుంటూరుకు బస్సులో ప్రయాణంచేసి వెళ్లాను. శాంతవర్ధన్‌గారు ఎంతో ప్రేమతో వారింటిలోనే నాకు బస కల్పించి ఆతిథ్యమిచ్చారు. All night prayer లో పరలోకమే దిగివచ్చిందా అన్నంత అనుభూతి కలిగింది. సాక్షాత్తుగా ప్రభువే శాంతవర్ధన్‌గారిలో వుండి మాట్లాడుతున్నానిపించింది. తప్పక మీకు దేవుడు మేలుచేస్తాడు. ఇంక 6 సార్లు All night prayerకు రమ్మని శాంతవర్ధన్‌గారు సెలవిచ్చారు. మొదటి All night prayer తర్వాత 2వ సారి నా సతీమణిని కూడా గుంటూరుకు All night prayer కు తీసికెళ్లి Lodge లో వుండగలిగాం. మా భార్య భర్తలిద్దరం కన్నీటితో శాంతవర్ధన్‌గారి దంపతులకు మా కష్టాలు చెప్పగా వారెంతో ప్రేమతో ధైర్యం చెప్పి మా కోసం బలమైన ప్రార్థనలు చేసి పంపారు. All night prayer మహిమను నా సతీమణి కూడా అనుభవించింది. 2వ సారి All night prayer కు వెళ్లొచ్చే లోపలే దేవుడొక అద్భుతంచేసి లండన్‌లోని నాకుమారులకు కొంత మేలు చేయడంతో వారు నాకు Ford car కొనిచ్చారు. ఆ కారులో నేను నా భార్య నా ఇద్దరు కుమార్తెలు మూడవసారి All night prayer కు బయల్దేరి వెళ్లాం. దారిలో కారు ట్రబులిస్తే శాంతవర్ధన్‌అయ్యగారికి ఫోన్ చేయగనే ఆ అర్ధరాత్రి వారు ప్రార్థించగనే సమస్య మంచువలె విడిపోయింది.

ఈ మూడవసారి నా కుమార్తె డాక్టర్ పద్మరేచల్‌కు శాంతవర్ధన్‌గారు ప్రార్థించి 'నీకు పైసా కట్నం కూడా ఆశించని మంచి వ్యక్తిని భర్తగా దేవుడిస్తున్నాడు. వచ్చే నెల అక్టోబర్‌లోనే నీ పెళ్లి జరుగుతుంది అని ప్రవచించారు. ఆమాట విని మేము అదిరిపోయాం. ఇది నిజమా, అలా జరుగుతుందా, చేతిలో పైసా లేకుండా పెళ్లి ఎలా జరుగుతుందనే ఆలోచనలతో వుక్కిరి, బిక్కిరై పోయాం. కానీ శాంతవర్ధన్‌గారొక ఆత్మపూర్ణులైన ప్రవక్త. వారి మాటకు తిరుగులేదు. వారు జరుగుతుందంటే జరుగుతుంది. లేదంటే లేదు. అలాగే మేము నమ్మి విశ్వసించి దేవుని స్తుతించాం.

వారు చెప్పిన రీతిగానే వొక గొప్ప డాక్టర్ 'ఏ పైసా కట్నం నాకఖ్ఖరలేదు. మీ కుమార్తెను నా పెండ్లి భార్యగా యిస్తే అంతేచాలని' వచ్చి చెప్పారు. వారిది చాలా భక్తిగల కుటుంబం. ఆయన చాలా సజ్జనుడు. మా చెవులను మేమే నమ్మలేకపోయాం. శాంతవర్ధన్‌గారికి ఫోన్‌చేసి చెబితే పెళ్లి కుదర్చమని చెప్పారు.

అయితే మీరిద్దరు దంపతులు వచ్చి పెళ్లి చేయాలని శాంతవర్ధన్‌గారిని కోరాను. అలాగే ఆ దంపతులిద్దరూ చెన్నై వచ్చి మా అమ్మాయి పెళ్లిని వొక ఫైవ్‌స్టార్ హోటల్లో వైభవంగా జరిగించారు. మేము వారిని ఘనంగా సత్కరించలేక పోయినా వారు పట్టించుకోలేదు. 'మీకు మేలు జరిగింది. అద్భుతం జరిగించిన దేవునికే మహిమ' అని ప్రభుని ప్రస్తుతించారు.

– శ్రీ జాన్ రమణారావ్, చెన్నై.

## 1. మూడు తరాలనాటి సమస్య తీరిపోయింది



మా బత్తాయి తోటకు సరియైన రోడ్డులేదు. మా తోటకు రోడ్డు కొనుగోలు చేయాలంటే మేము 11మంది వివిధ వ్యక్తులను ఒప్పించి స్థలం Registration చేయాల్సి వుండింది. మా తాతగారు అలా రోడ్డు కొలుగోలు చేయాలని ప్రయత్నించి విఫలమయ్యారు. మా తండ్రి గారి హయాంలో కూడా ఇవే ప్రయత్నాలు జరిగాయి. ఈవిధంగా వ్యక్తులకు పైసలు ఇవ్వటం కూడా జరిగింది. కాని ఒకరు ఒప్పుకుంటే ఇంకొకరు ఒప్పుకునేవారు కాదు. అందుకే మా తోటకు రోడ్డు కొనుగోలు చేసి వేయించలేకపోయాడు. ఇక నా తరానికి వచ్చేసరికి నేను 5 సం॥ నుండి పోరాటం సలిపాను. డబ్బులు ఇచ్చాను. ఎన్నో ప్రయత్నాలు వాదోపవాదాలు జరిగాయి. ఏమీ ప్రయోజనం లేకుండా పోయింది. ఇక మా తోటకు రోడ్డు పడుతుందనే ఆశ పూర్తిగా ఒదులుకుంటున్న సమయంలో నేను T.V. లో అద్భుతఘడియ కార్యక్రమాలు చూడడం తటస్థించింది. ఆ కార్యక్రమంలో దైవజనులు శాంతవర్ధన్‌గారు ఇచ్చిన దైవసందేశాలు వారి ప్రార్ధనలో జరిగిన మహిమకార్యాలను గూర్చిన సాక్ష్యాలు నన్నెంతగానో ప్రభావితం చేశాయి. చివరి ఆశగా నేను గుంటూరులో జరిగే All night prayer కు పోయి శాంతవర్ధన్‌గారికి నా సమస్యను వివరించగా వారు దేవుడు తప్పక సహాయం చేస్తాడు. 11మంది వివిధ వ్యక్తులు రోడ్డుకు సహకరించి, ఒప్పుకుని మీ స్థలానికి Registration జరిపిస్తారని దైవవాక్కుగా ప్రార్ధించారు. మా తోటకు వెళ్ళేదారికి సంబంధించిన యజమానులు 11మంది ఆశ్చర్యకరంగా ఒక్కసారే కలసి రావటం జరిగింది. వారితోపాటు 70 మంది వ్యక్తులు వచ్చారు. నేను ఒక్కణ్ణే. 4 గంటల వరకు సతాయించారు. చివరకు ఆశ్చర్యకరంగా అందరూ కలసి 30 K.M. దూరం వచ్చి తమ తమ స్థలాలను నాకు Registration చేయించి ఇచ్చారు. మా తోటకు దారిపడింది. రెండు గోనె సంచుల నిండా బత్తాయి పళ్ళను శాంతవర్ధన్‌అయ్యగారి కుటుంబానికి వారు పోషిస్తున్న అనాధబిడ్డలకు పంపించడం జరిగింది. నిజంగా శాంతవర్ధన్‌అయ్యగారి ప్రార్ధనలు ఎంతో శక్తి గలగినవి. దేవునికే మహిమ. – శ్రీ జోసఫ్, నల్గొండ.

## 2. మరణ పడక నుండి విడుదల - అద్భుత స్వస్థత



నాకు రెండు కిడ్నీలు చెడిపోయినవి. రకరకాల చికిత్సలు చేయించుకున్నాను. 25 వేల రూ॥ ఖర్చు అయినవి. వైద్యులయితే నా కిడ్నీలు పూర్తిగా పాడైపోయినవి కాబట్టి ఇక ఏమీ ప్రయోజనం లేదు ఇక ఇంటికి వెళ్ళి మందులు వాడు అన్నారు. పేదరాలిని. నా కాళ్ళు, చేతులు, ముఖము పూర్తిగా వాచిపోయి ఒళ్ళంతా నీరొచ్చేసింది. అన్నం ఒక మెతుకు నోట్లో పడటం లేదు. చచ్చిపోయే స్థితికి వచ్చేశాను. యేసయ్య నన్ను తీసుకుంటే తీసుకో ఈ స్థితి నేను భరించలేను ప్రార్ధించాను. అలాగే కోమాలోనికి దిగిపోయి ప్రాణమేపోయింది. నా కొడుకులు అమ్మ చనిపోయింది రమ్మని నా కూతురుకు phone చేశారు. వెంటనే ఆమె దండమూడి నుండి శాంతవర్ధన్‌అయ్యగారికి phone చేస్తే ఆయన ప్రార్ధనచేసి మా అమ్మ బ్రతుకుతుంది ప్రభువు బ్రతికిస్తాడు అని చెప్పారు. చనిపోయిందని ఊరు ఊరంతా వచ్చారు. అయితే నా కుమార్తె వచ్చి అయ్యగారు చెప్పినమాట చెప్పి నాకు పరిచర్య చేయగానే కోమాలో నుండి బయటపడ్డాను. అయితే భయంకరమైన నీరసంతో ఒక ముద్ధ అన్నం తినే శక్తి కూడా పోయింది. ఇప్పుడిప్పుడే దేవుని దయవలన అయ్యగారి ప్రార్ధనల వలన కొంచెం కొంచెం తింటున్నాను. సాక్ష్యం ఇవ్వాలని All night prayer కి వచ్చాను. – శ్రీ రూతమ్మ, వంకాయలపాడు.

## 3. సుఖ ప్రసవం పుత్ర సంతానం



నా భర్త engineer గా పనిచేస్తున్నాడు. కాని నా పుట్టింటి వారు నిరుపేదలు. నేను T.V. లో అద్భుతఘడియ కార్యక్రమాలు చూసి శాంతవర్ధన్‌గారి వాక్యం అన్నా ప్రార్ధనలన్నా అపరిమితమైన అభిమానాన్ని నమ్మికను ఏర్పరచుకున్నాను. నాకొక కుమారుడు కలగాలని ఇంట్లోనే సుఖప్రసవం కలగాలని శాంతవర్ధన్‌గారితో phone లో ప్రార్ధన చేయించుకున్నాను. శాంతవర్ధన్‌గారు ప్రార్ధించి దేవుడు నీకు కుమారుణ్ని ఇస్తాడు. ఇంట్లోనే నీకు సుఖప్రసవం అవుతుంది అన్నారు. వారు చెప్పినట్లే మా పుట్టింట్లో మొదటి కాన్పుగా సుఖప్రసవం జరిగింది. కుమారుడు జన్మించాడు. అందుకే మా నాన్నగారితో కలసి నేను నా బిడ్డ కర్నూలు నుండి గుంటూరు వచ్చి All night prayer లో సాక్ష్యమిస్తున్నాను.

అలాగే నా మెడలో ఒక చిన్న బంగారు సొత్తు కూడా లేదు. మా వారిని అడగాలంటే నామోషిగా వుంది. మా పుట్టింటి వారు పెట్టలేని స్థితిలో వున్నారని శాంతవర్ధన్‌గారికి phone చేసి చెపితే నీవు నీ భర్తనుగాని, నీపుట్టింటి వారినిగాని ఎవరిని అడగనక్కరలేదు. రహస్యమందు చూస్తున్న దేవుణ్ని అడుగు ఆయన ఇస్తాడు. ఆయన తప్పక ఇస్తాడు నేను కూడా నీతో ఏకిభవించి నీతో కలసి ప్రార్ధిస్తానన్నారు. ఆశ్చర్యకరంగా అదే నెలలోనే అడగకనే నా భర్తగారు నాకొక బంగారు గొలుసు కొనిచ్చారు. దేవునికి స్తోత్రములు ప్రార్ధించిన శాంతవర్ధన్‌గారికి వందనములు. – శ్రీమతి రాహేలు, కర్నూలు.

## 4. మహాద్భుత స్వస్థత – రక్షణ



నా పుట్టింటిలో నేనొక్కదాన్నే రక్షణ అనుభవంలోనికి వచ్చాను. నా భర్త మామగారు అత్తగారు కూడా అద్భుతఘడియ T.V. కార్యక్రమాల ద్వారా ఆకర్షింపబడి యేసుప్రభువును నమ్ముకుని ఎల్షద్దాయ్ చర్చికి క్రమంగా వస్తూ ఎన్నో మేలులను పిల్లల విషయంలో స్వస్థతను అద్భుతకార్యాలను శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా చవిచూశాము. అయితే నా పుట్టింటి వారి రక్షణను గూర్చిన ఎంతో భారం వుంది. ఎలాగో మా తమ్ముణ్ని ఒప్పించి ఎల్షద్దాయ్ చర్చిలో జరిగే All night prayer కు తీసుకెళ్ళ గలిగాను. శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా ఆయనకొక Vehical అనుగ్రహించబడింది. దానితో క్రమంగా ఎల్షద్దాయ్ చర్చికి వస్తు వాక్యం విని ప్రభుని అంగీకరించి శాంతవర్ధన్‌గారి ద్వారా బాప్తీస్మం పొందాడు. అయితే మా తల్లిదండ్రుల రక్షణను గూర్చి కూడా ప్రార్థిస్తుండగా ఇటీవల మా తండ్రి గారికి తీవ్రమైన గుండెజబ్బువచ్చింది. డాక్టర్లు పరీక్షించి గుండె ఏ క్షణమైనా ఆగిపోయే స్థితిలో ఉందని ICU లో వుంచారు. అయితే నేను మా తమ్ముడు శాంతవర్ధన్‌అయ్యగారికి ఈ సంగతి చెప్పి ప్రార్థించమనిచెప్పగా మీ నాన్న చుట్టూ అగ్ని కంచె వేస్తున్నాను. మరణదూత వారిని ముట్టలేదని ప్రార్థించారు. ఆ మాట విని వైద్యులు చెప్పిన దానికన్నా ప్రభుని ఇంకా ఎక్కువగా విశ్వసించాము. అంతేకాదు శాంతవర్ధన్‌గారు ICU లో వుండే మా నాన్నగారికి అక్కడే వున్న మా మామగారి Cell Phone ద్వారా Phone చేసి ఆయనను రక్షణ ప్రార్థనలోనికి నడిపించి స్వస్థత ప్రార్థన చేశారు. రెండు రోజుల తర్వాత ప్రమాదమని చెప్పిన డాక్టర్లే మా నాన్నగారిని తిరిగి పరీక్షించి ఆయనలో ఇప్పుడు ఏ గుండెజబ్బులేదని డిశ్చార్జ్ చేశారు. – శ్రీమతి పద్మజానాయుడు, గుంటూరు.

## 5. థైరాయిడ్ పోయింది – గర్భం వచ్చింది



నేను ఒకప్పుడు శాంతవర్ధన్‌గారి పరిచర్యలో పరిచారికగా Hostel Warden గా పనిచేసేదాన్ని. వారే నా పెళ్ళి కూడా జరిపించి వివాహ సందేశమిచ్చారు. అమ్మగారు అయ్యగారు నన్నెంతగానో ఆత్మీయంగా బలపరచారు. వివాహమయిపోయిన తర్వాత నాకు అబార్షన్ అయిపోయింది. డాక్టర్లు సకల పరీక్షలు చేసి నాకు థైరాయిడ్ Problem వుంది. కాబట్టి గర్భం నిలబడటం కష్టమని చెప్పారు. కొన్ని మందులిచ్చి వాడమని చెప్పారు. నేను శాంతవర్ధన్‌గారి పరిచర్యలో వున్నప్పుడు Bookstall లో కూడా వున్నప్పుడు వారు వ్రాసిన పుస్తకాలు విక్రయించేదానిని. కాని వాటిని ఎప్పుడూ చదవలేదు. కాని ఇప్పుడైతే వారు వ్రాసిన నీ జీవితానికో అద్భుతం కావాలా? స్వస్థపడగోరుచున్నావా పుస్తకాలు చదివేసరికి నాలో విశ్వాసం పెంపొంది మందులు తీసుకోవటం మానేసి శాంతవర్ధన్‌గారు నిర్వహిస్తున్న ఉపవాస ప్రార్థనలకు హాజరయ్యాను. ఆశ్చర్యకరంగా దేవుడే నా గర్భఫలాన్ని ఆశీర్వదించి నిలిపాడు. – శ్రీమతి బ్యూలా, గుంటూరు.

## 6. మెదడులో కంతిపోయింది – T.V. లో ప్రార్థన ద్వారా నా కుమారుని మనసు మారింది



నా కుమారున్ని పరిక్షించి మెదడులో కంతి వుందని డాక్టర్లు చెప్పారు. ఆపరేషన్ అవసరమన్నారు. మేమెంతో భీతితో నిండిపోయాము. కాని శుభవార్త T.V. Channel లో శాంతవర్ధన్‌గారి అద్భుతఘడియ కార్యక్రమాన్ని చూస్తున్నాం కాబట్టి ఎంతో విశ్వాసంతో వారు జరిగించే All night prayer కు ఆ బిడ్డను తీసుకెళ్ళి శాంతవర్ధన్‌గారితో ఆ బిడ్డకు ప్రార్థన చేయించాం. వరసగా 7 సార్లు All night prayer కు రమ్మని చెప్పారు శాంతవర్ధన్‌గారు. తిరిగి మేము డాక్టర్ల వద్దకు వెళ్లి scanning తీయించగా వారు చాలా ఆశ్చర్యపోయారు. ఎందుకంటే ఆ బిడ్డ మెదడులోని కంతి మటుమాయమయ్యింది. ఇందును బట్టి మేము ఇంకా ప్రభుని నమ్ముకుని ఆయనను హత్తుకున్నాం. మాకే చిన్న సమస్య వచ్చినా శాంతవర్ధన్‌గారికి Phone చేస్తాం. లక్షరూపాయలు కట్టాలని Bank వారు ఒత్తిడి చేసిన విషయంలో కూడా శాంతవర్ధన్‌గారు ప్రార్థించగా అది మాఫీ అయిపోయింది.

మా బిడ్డ బలహీనతను బట్టి మేమెంతో ముద్దు చేసినందును బట్టి వాడు school కు వెళ్ళనని మొండికెత్తికూర్చున్నాడు. ఎంత బ్రతిమిలాడినా వినలేదు. మాకెంతో బాధ అయింది. ఒక రోజు T.V. ఆన్ చేయగానే శాంతవర్ధన్‌అయ్యగారి ప్రసంగం వస్తుంది. ఇంటిల్లిపాది అంతా ఉలిక్కిపడి లేచి మన అయ్యగారి కార్యక్రమం వస్తుందని అందరం లేచి కూర్చున్నాం. తన సందేశం చివర శాంతవర్ధన్‌గారు వివిధ అక్కరలలో వున్నవారికి ప్రార్థనలు చేస్తుండగా వెంటనే నేను నా కుమారుని తలమీద చేయి వుంచి అబ్బాయికి స్కూలుకి వెళ్ళే మనస్సు దయచేయమని ప్రార్థించాను. ఆరోజు నుండి మా కుమారుని మనస్సు మారి క్రమంగా స్కూల్‌కి వెళ్తున్నాడు. దేవునికే మహిమ. మాలాంటి వారి నిమిత్తం దేవుడు శాంతవర్ధన్‌అయ్యగారికి ఆరోగ్యాన్ని దీర్ఘాయువును ప్రసాదించాలని మేము అనుదినమూ ప్రార్థిస్తున్నాం. – శ్రీమతి సంతోషమ్మ, వెంకటప్పయ్యరెడ్డి, మిర్యాలగూడ.

## 7. సమయానికందిన ఆర్థిక సహాయం



నేను T.V. లో అద్భుతఘడియ కార్యక్రమం చూసి శాంతవర్ధన్‌అయ్యగారి అడ్రస్, ఫోన్ నంబర్ బాగా గుర్తు పెట్టుకున్నాను. మా అబ్బాయికి 20 వేల రూపాయలు అత్యవసరంగా కావాలని హైదరాబాద్ నుండి నాకు ఫోన్ చేశాడు. నా దగ్గర లేదు ఎలా ఇవ్వగలనని పేదరాలినైన నేను ఎంతో విసుక్కున్నాను. శాంతవర్ధన్‌గారి Phone నంబర్ ఇచ్చి నా కుమారుణ్ణే Phone చేయమన్నాను. వారు ప్రార్థించగా దేవుడు 30 వేల రూపాయలు అనుగ్రహించాడు. అలాగే నేను 2 నెలలు All night prayer కు వచ్చారు. ఇటీవల నాకు విపరీతమైన చలిజ్వరం వచ్చేసరికి అయ్యగారికి Phone చేయగా రెండే రెండు మాటలు అతిచిన్నగా ప్రార్థన చేశారు. కాని Phone పెట్టేయగానే నా చలిజ్వరం పూర్తిగా చేత్తో తీసేసినట్టు పోయింది. అందుకే యేసుప్రభుని నమ్ముతున్నాను. – శ్రీమతి మస్తానమ్మ, వంకాయలపాడు.

## 8. నమ్మని నా భార్యకు మహాద్భుతం



మా ఊరిలో కొందరికి శాంతవర్ధన్‌గారి All night prayer లో అద్భుతాలు జరగటం వలన నేను కూడా 7 నెలలు All night prayer కు వచ్చాను. నాల్గో All night prayer కు నా భార్యను కూడా తీసుకుని వచ్చాను. మాకు పిల్లలు లేరు. కాని ఆమె ఆ సాక్ష్యాలన్నీ విని చాలా హేళన చేసింది. నేనైతే మొదటి నెల నుండి నమ్మికతో ఆశతో వస్తున్నాను. ఆమెకు pregnancy అందాలని కోరిక వున్నా ఆమె నమ్మలేక పోయింది. ఇవ్వబడిన సాక్ష్యాలు నిజమా అన్నంత భ్రాంతి కలిగింది ఆమెకు. సరే తిరిగి వెళ్ళిన తర్వాత 5వ నెలలో ఆమెకు చాలా నలతగా వున్నందున డాక్టర్ల దగ్గరకు వెళ్ళాము. వారు ఆమెను పరీక్షించి ఆమె గర్భంతో వుందని తేల్చారు. దానితో ఆమె చాలా ఆశ్చర్యపోయి తాను సాక్ష్యాలను హేళన చేసినందుకు శాంతవర్ధన్‌గారిని మరీ మరీ క్షమాపణలు అడిగి పంపింది. దేవునికి స్తోత్రములు. ఇందునిబట్టి యేసుప్రభుని మా భార్యాభర్తలు ఇద్దరం నమ్ముతున్నాం. – శ్రీ మహేష్, హుజూర్‌నగర్.

## 9. కొడుకులో మార్పు



నా కొడుకు ఎంతో అల్లరి చిల్లరగా తాగుబోతుగా వుండేవాడు. నేను All night prayer కు వచ్చి శాంతవర్ధన్‌గారితో ప్రార్థన చేపించగా ఆ బిడ్డ పూర్తిగా మారిపోయి సన్మార్గంలో వున్నాడు. అంతేకాకుండా నా మనుమడు కూడా first class లో పాసైయ్యాడు. దీనిని బట్టి యేసుప్రభువే నిజమైన దేవుడనిగ్రహించి ఆయనను నమ్ముకుంటున్నాను. – శ్రీమతి సుబ్బాయమ్మ, చీరాల.

## 10. నవోదయ School లో సెలక్షన్ దీవించబడిన Young Partner



నా కుమారున్ని మే నెలలో అద్భుతఘడియ Young Partners Plan లో చేర్పించాను. నవోదయ కేంద్రస్థాయి పరీక్షలకు నా కుమారున్ని వ్రాయించాను. కాని ఆ అబ్బాయి మార్కులను చూస్తే ఏదో ఒక miracle జరిగితే తప్ప వాడు సెలెక్టు అవ్వలేదని తేలింది. అయితే శాంతవర్ధన్‌గారు మా బాబుతో నువ్వు Young Partners Plan లో చేరావుకదా నీకు seat వస్తుందని నమ్ముతున్నావా అని అడిగితే నమ్ముతున్నాను అన్నాడు. శాంతవర్ధన్‌గారు ప్రార్థించి నీకు seat వచ్చింది పో అని ప్రకటించారు. ఆశ్చర్యకరంగా దేవుడు నవోదయ school లో మా బాబుకు seat అనుగ్రహించాడు. – అదిలాబాద్.

## అద్భుతఘడియ యువతా పథకం (Young Partner's Plan)

మీ బిడ్డలను, ఈ పథకంలో చేర్చి వారి పేర్లను, జన్మదిన వివరాలను, వారి అవసరతలను మీ అడ్రస్, ఫోన్ మొదలైన వివరాలను, వారి రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలతో సహా పరిచర్యకై రెండువేల రూపాయల కానుకను పంపి నేడే వారిని ఈ పథకంలో చేర్పించండి. వారి బంగారు భవిష్యత్తు నిమిత్తం పునాదులు వేసుకోండి. మీ బిడ్డల కొరకు అనుదినం యిక్కడ దేవునికి ప్రార్థనా ధూపం వేయబడుతుంది. మీ చెక్కులను, బ్యాంక్ డ్రాఫ్టులను GOOD NEWS MESSENGERS పేరు మీద తీసి రిజిష్టర్ పోస్ట్‌లో మాకు పంపించండి. రెండు విధతలుగా కూడా ఈ కానుక పంపవచ్చును.


**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్**

**డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, డోర్ నెం. 27-7-5, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు – 522 004. ఆంధ్రప్రదేశ్, ఇండియా.**



బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్ గారు

# శక్తిచేతకాదు బలము చేతకాదు

“శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను.” – *జెకర్యా 4:7.*

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

## కెనడాదేశయాత్ర

**‘సర్వలోకమునకువెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుము.** అన్న ప్రభుని వాక్కు రేమా వాక్కుగా నా గుండెలనొకప్పుడు సోకడంతో నేను విదేశీ పర్యటనలకు పూనుకున్నాను. అంతేకానీ నా ఖర్చులు భరించే సంస్థ. అలా దేశదేశాలు తిరిగే స్థోమత నాకు ఎంత మాత్రం లేవు. కేవలం ప్రభుని యందలి విశ్వాసం ద్వారా మాత్రమే విదేశీయాత్రలు చేశాను. ప్రభువు కూడా ఎక్కడికక్కడ సహాయం చేస్తూ వచ్చాడు.

అలాగే అమెరికా నుండి కెనడా బయల్దేరాను. కెనడా వీసాను అమెరికాలోనే తీసుకున్నాను. ‘నీవు బయల్దేరిన భారతదేశంలోనే నీవు కెనడాదేశం వీసా తీసుకొనివుండాల్సింది. అమెరికాకొచ్చి కెనడా వీసా కోసం ప్రయత్నిస్తున్నావెందుకు?” అని ప్రశ్నించాడు లాసెంజెల్స్‌లోని కెనడా వీసాయిచ్చే అధికారి.

‘ఏమో! ఇక్కడి కొచ్చింతర్వాత కెనడా చూడాలనిపించింది. అందులోను కెనడాలో వొకరిద్దరు స్నేహితులున్నారునాకు. కెనడా అమెరికాకంటే బాగుంటుదని చెప్పారు. నిజమేనా?’ అని అడిగాను. దాంతో వీసా ఆఫీసర్ మారు మాట్లాడకుండా fees తీసుకొని నా Passport లో Canada ముద్రవేసేశాడు.

అయితే వాస్తవానికి కెనడాదేశంలో నే నెరిగిన ఇద్దరు ఇండియాకొచ్చే కెనేడియన్ సువార్తికులు అప్పుడు విన్నిపెగ్‌లో available గా లేరు. ఒకరు Toronto వెళ్లిపోయారు. ఇంకొకరు నేను కెనడా వెళ్లే సమయానికి వూర్లో వుండనని అక్కడి Asian fellowship అధ్యక్షుడు పాస్టర్ రామన్ ఫోన్ నంబర్ మాత్రమిచ్చారు.

ఏదేమైతే ఏముందని నేనెన్నడూ చూడని కెనడాలో చాలా ఏండ్ల నుండి స్థిరపడిన ఆ Bramhin Convert Raman కు నన్ను నేను ఫోన్‌లో పరిచయం చేసుకొని నేను విన్నిపెగ్‌లో దిగేరోజు, Air Canada విమానం నంబర్ చెప్పాను. అయితే రామన్‌గారు చాలా తర్జన భర్జన పడ్డాడు.

Flight Ticket already కొనుక్కున్నాను కాబట్టి కనీసం దిగి ఏ Hotel లో అయినా వుండి వూరైనా చూసొద్దామనుకున్నాను నేను. చివరికి రామన్‌గారు ‘సరేరండి! చూద్దాం’ అన్నాడు. నేను విమానంలో కెనడా airport లో దిగేసరికి దట్టమైన మంచుకురుస్తోంది. విమానం Runway మీదికి land అయి ముందుకు పోతుండగా ఎక్కడ్నుండో ప్రక్కన తుప్పలలో నుండి వొక ఎర్రని చిన్న నక్క పరుగెత్తుకొంటూ Runway మీదికి వచ్చి మళ్లీ తుప్పల్లోకు పరుగెత్తుకొనిపోయింది. విమానాన్ని నడుపుతున్న pilot మైక్‌లో మాట్లాడ్తూ నక్క కనబడింది, కాబట్టి అందరికీ శుభం జరుగుతుందని’ గట్టిగా నవ్వుతూ ప్రకటించాడు.

నేను విమానం దిగి కాలు కెనడా దేశం నేల మీద మోపుతూ 'I claim this land for Jesus' అని మనసులోనే ప్రార్థించాను. కీర్తన 2:8 లోని వాగ్దానం ఎత్తిపట్టి మనసులోనే ప్రార్థిస్తూ terminal వద్దకు తీసికెళ్లే అతి సుందరమైన బస్‌లోనికెళ్లి కూర్చున్నాను. ఆ వాగ్ధానం **“నన్ను అడుగుము, జనములను నీకు స్వాస్థ్యముగాను భూమిని దిగంతములవరకు సొత్తుగాను ఇచ్చెదను.”** (కీర్తన 2:8) అనేదే!

ఆకాశం నుండీ ఎవరో తెల్లని కాగితాలనేకం చించి క్రింద పడవేస్తున్నట్లూ, ఆకాశం నుండి పాలధారలు ఆపి, ఆపి క్రిందకు కురిపిస్తున్నట్లు దట్టమైన మంచు వర్షం కురుస్తోంది. నేను చలికి గజగజలాడిపోయాను. విన్నిపెగ్‌లో అంత చలివుంటుందని వూహించలేకపోయాను. కానీ Airterminal లో వెచ్చగానే వుంది. బయటికి పోతే గడగడలాడించే చలి, కానీ లోపలే వుంటే బయట నన్ను receive చేసుకోవడానికొచ్చే రామన్‌పాస్టర్ నన్నెలా కలుసుకుంటాడు. అసలాయన నన్నెలా గుర్తుపడ్తాడు? అనుకుంటూ చుట్టూ

చూశాను. వొక గడ్డమున్న సిక్కు వ్యక్తి, తన కుటుంబం తప్ప భారతీయులెవరూ నాకు కనబడలేదు.

కెనడాలో ప్రసిద్ధిచెందిన Tim's Coffee కొనుక్కున్నాను. పెద్దగ్లాసులో కాఫీ యిచ్చారు. 'ఇంత నేను తాగగలనా? అనుకున్నాను. ఇండియాలో అయితే అన్ని గుల్లి, గుల్లి గ్లాసుల్లో వీలైనంత తక్కువగా టీ, కాఫీలు అమ్ముతారు. ఇక్కడ అన్ని తినుబండరాలు డ్రింకులూ, ఐస్‌క్రీం కూడా మోతాదెక్కువే. కాఫీ, టీ మగ్గు నిండా యిస్తారు. మనదేశంలో వున్న దరిద్రం ఎక్కడా వుండదేమో అనుకున్నాను. దానికి కారణం జనాభా సమస్యే!మనదేశంలో సగటు మానవునికున్న వినోదం, recreation పిల్లల్ను కనటమే! ఈ దేశాల్లో ఎన్నో విలాసాలు, వినోదాలు. అందులోనూ కొద్ది జనాభా! ఇండియాలో బ్యాంకుకు పోయినా ఆ కౌంటర్‌లో వుండేవాడు వాళ్లబ్బగంటేదో తీసిచ్చినట్లు కష్టమర్లవేపు కొర కొరా చూస్తూ విసుక్కుంటూ ఆ ఇత్తడిబిల్ల తీసుకొని దభేలుమని కౌంటర్లో పడేస్తూ డబ్బులు లెక్కబెట్టి విసిరేసినట్లు విసుగుతో చేతిలో కుక్కుతాడు. పోస్టాఫీసులో, బస్టాండులో 'క్యూ' వుంటే యికసరేసరి. వాడేదో free గా బస్‌లో తీసికెళ్తున్నట్లూ రుసరుసలాడ్తూ ఎక్కించుకుంటాడు. గవర్నమెంటు బస్సులను తమ ఇష్టమొచ్చినచోట ఆపుతూ అవితమ స్వంత బండ్లు అన్నట్లూ లగేజీమీద extra లంచం డబ్బులు గుంజుతూ కండక్టర్లు హడావిడి చేస్తారు. పాసెంజర్లను (అప్పట్లో) గొర్రెల మందల్లా treat చేసేవారు. అప్పటి డొక్కుబస్సులు సరేసరి! Ofcourse! ఇప్పుడు చాలా మార్పొచ్చింది. ఎన్నో సౌకర్యాలు కలిపించి కావలసిన చోట ఆపుతూ, Video చూపే Private Volvo బస్సుల వేపు ప్రయాణికులు మొగ్గుచూపడంలో వింతేమిలేదు.

పైగా అత్యధిక జీతాలకోసం ఇండియాలో అయితే చీటికి, మాటికీ సమ్మెలు, పోరాటాలు ఇష్టమొచ్చినప్పుడు బందులు, హర్తాళ్ళు, జరుగుతాయ్. పనిచేయకుండానే జీతాలు పొందాలనే గవర్నమెంటు ఉద్యోగులు, సీటులో అరుదుగా కనిపించే ఉద్యోగులు, లంచంతో చేయి తడపనిదే ఎంతమాత్రం పనిచేసిపెట్టని ప్రభుత్వోద్యోగులు, బీదబిక్కిమీద జులుం చెలాయిస్తూ అధికారంలోని రాజకీయ నాయకుల కొమ్ము కాచే రక్షకభటులు, జాతి ఆదాయం కొల్లగొడ్తూ, ధనం, అధికారం హస్తగతం చేసుకున్న పెట్టుబడిదారులు ... యిలా వీరందరినీ వరుసగా నిలబెట్టి కొన్ని కమ్యూనిష్ట్ దేశాల్లో (?) వలె టప, టప పిట్టల్ను కాల్చినట్లు కాల్చి పడేస్తే తప్ప దేశానికి నిజమైన సమానత్వం, స్వాతంత్రం రావేమో అనిపించేదినాకు. ఇలాంటి ఆలోచనలతో మరోవేపు పాత ఆదాం మళ్లీ నాలో మేల్కొన్నట్లనిపించి మళ్లీ నన్ను నేను, నా ఆలోచనలను నియంత్రణలోనికి తెచ్చుకునేవాన్ని, నాకెందుకో 'భోధకుని'గా గుర్తింపబడడానికి ఎంతమాత్రం ఇష్టముండేదికాదు. Preacher అనేవొక చట్రంలో బిగించబడ్తే అనేకమైన కృత్రిమ కట్టుబాట్లలో నలిగిపోవాల్సివస్తుంది. స్వేచ్ఛగా ఆలోచించడానికి, ప్రవర్తించడానికి అవకాశం వుండదు. నాకు నచ్చినరీతిగా కాకుండా యితరులు మెచ్చేరీతిగా జీవించాల్సి వస్తుంది. I wanted to be a free man! స్వేచ్ఛ కోల్పోవడానికి బదులు ప్రాణాలు కోల్పోయినా మంచిదే అని తలపోసేవాన్ని as an angry youngman.

Terminal లో నుండే అద్దాల తలుపుల నుండీ బయటవచ్చే కార్లను పరిశీలించసాగాను. చివరికి వొక car లో నుండి ఇద్దరు long coats వేసుకొని దిగారు. వొకరికి 80 మరొకరికి 60 ఏండ్లుంటాయోమో! నేను వారికి ఎదురు పోగానే పొడుగ్గా వుండే 80 ఏండ్ల ముసలాయన 'అరె శాంత! Iam Pastor Raman. Meat my friend Venkataraman. (నా పేరు పాస్టర్ రామన్ నా మిత్రుడు ప్రొఫెసర్ వెంకట్రామన్‌ను కలుసుకో! అని అతని 60 ఏండ్ల స్నేహితుని నాకు పరిచయం చేశాడు. అప్పటికే Conveyor Belt మీద నా సామాను వచ్చేసింది. అది చిన్న airport. ప్రయాణికులు చాలా తక్కువమంది వున్నారు.

పరిచయాలయింతర్వాత నాలగేజి తీసికెళ్లి car లో పెట్టి బయల్దేరాము. పాస్టర్ రామన్, ప్రొఫెసర్ వెంకట్రామన్ ముందు సీట్లో కూర్చున్నారు. నేను వెనక సీట్లో కూర్చున్నాను. వారిద్దరూ తమిళంలో మాట్లాడుకుంటున్నారు. వున్నట్టుండి పాస్టర్ రామన్ వచ్చీరాని తెలుగులో 'నీకు తమిళ తెలుసునాప్పా?' అని అడిగాడు.

'కొంజెం కొంజెం తెరియుం వాయిద్యార్, Madras is my birth place ' అన్నాను, వారు చాలా ఆనందించారు. అయినా తమ భాషంటే ఎంత అభిమానమో ఈ తమిళులకు, హిందీ జాతీయ భాష అయినా తమ సరిహద్దుల్లోనికి ఆ భాషచొచ్చుకొని వచ్చి తమ తమిళ్ భాషమీద పెత్తనం చెలాయించడానికి ఎంత మాత్రం తమిళులు వొప్పుకోలేదు గదా! జాతీయ కాంగ్రెస్ నేటికి తమిళనాడులో పూర్తిగా పాగా వేయలేని స్థితిలో వుందంటే అక్కడ వుండే రెండు ద్రవిడ పార్టీల భాషాభిమానం, ప్రాంతీయాభిమానమేకారణం.

'మద్రాస్‌లో పుట్టినా నేను తెలుగువాన్నే' అన్నాను బింకంగా. ఇద్దరూ పెద్దగా నవ్వారు. 'ఇక్కడ మన భాషలతో పెద్దగా పనుండదు లేరా అబ్బాయ్. ఇంగ్లీష్ వస్తే చాలు!' అన్నాడు పాస్టర్ రామన్‌గారు.

"నేను మద్రాస్ నుండీ వచ్చేసి చాలా సంవత్సరాలుదా అయింది. నేను Jesus ను నమ్మి క్రిష్టియన్ మతందా ఎత్తుకున్నాను. మేము పక్కా బ్రాహ్మిణ్స్. ఇక్కడ మా సమాజం కూడా వుంది. కులమత భేదం లేకుండా మా వాళ్లందరూ కలుసుకుంటాం. నాకు driving లైసెన్స్ వున్నా నేను చాలా old అయిపోయినాను. చేతులు వొణుకుతాయ్. అందుకే driving చేసేదిలేదు. నా friend వెంకట్రామన్ యూనివర్సిటిలో ప్రొఫెసర్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంటు. నేను మన Asian Christian Fellowship కు ప్రెసిడెంట్ని. అందులో ఆసియా వారిలో అనేకులు ఫిలిప్పినో వారు. చైనావారు. వియత్నం, కాంబోడియా వారు అందరూ వుంటారు. అయినా మళయాళీ domination దా ఎక్కువ. ఎందుకంటే వాళ్లే ఎక్కువమంది. Second place ఫిలిప్పినో వారిది. నెలకొక్కసారి మేం కలుస్తాం. నీ Photo కూడా తీసివ్వు. Shoping మాల్లో వుండే ఫోటో మిషన్లో కూర్చుని 5 డాలర్లు మెషిన్లో వేస్తే 5 నిమిషాల్లో నీ ఫోటోలు 5.. వస్తుంది. నీ ఫోటో local news paper లో వేస్తాం. Asian fellowship ద్వారా 2 రోజులు శని, ఆది వారాల్లో మీటింగ్లు పెడదాం. ఇక్కడ అందరూ very busy రా అబ్బా. డబ్బిమ్మంటే యిస్తారు కానీ time మాత్రం బొత్తిగా యివ్వలేరు. నన్నెక్కడికైనా తీసికెళ్లాలంటే నా friend వెంకట్రామన్ గానీ ఫిలిప్పినో friends గానీ వస్తారు. నిన్ను airport నుండి తీసుకురావడానికి help అడిగితే వెంటనే నా friend వెంకటి యూనివర్సిటీ నుండి తిన్నగా మా ఇంటికి వచ్చాడు..." అంటూ ఏమేమో చెబుతున్నాడు పాస్టర్రామన్.

అఖస్మాత్తుగా వెంకట్రామన్ను కారును ఎక్స్ప్రెస్ లైన్ నుండి, సాధారణ వేగంగా పోయే లైన్లోనికి కారును తీసుకురమ్మన్నాడు రామన్గారు. అనేక పాశ్చాత్యదేశాల్లో అతివేగంగా పోయే వాహనాలకు వొక లైను, సాధారణ వేగంతో పోయేవాహనాలకు వొకలైన్ వుంటుంది. కారువేగం మందగించగానే రోడ్డు ప్రక్కన వున్న భవనాల వేపు చూపిస్తూ అక్కడ వొక ఎత్తైన ధ్వజస్థంబం కనబడ్తుంది చూడు' అన్నాడు రామన్గారు. మంచు heavy గా కురుస్తుండం వలన నాకంతా మసకమసగ్గా కనబడ్తుంది. కారు సైడ్ విండో అద్దం క్రిందికి దించాను. అక్కడ వొక భవనం వేపు చూపిస్తూ పాస్టర్ రామన్ 'అది వొక హిందూ దేవాలయం. దాన్ని కట్టిచ్చిందెవరో తెలుసా? ఇదిగో నా friend వెంకట్రామనే! ఇతడు ప్రొఫెసరే కాదు. ఆలయ ప్రధాన పూజారికూడా' అన్నాడు కారు నడుపుతున్న వెంకట్రామన్ వేపు మెచ్చుకోలుగా చూస్తూ. నిజంగా అన్యులకుండే తమమతం పట్ల వుండే భక్తి ప్రవృత్తులు అభినందనీయం. వారు పాశ్చాత్యదేశాల్లో వుంటూ కూడా ఆ సంస్కృతితో మమేకం కాకుండా తమ సంస్కృతిని కాపాడుకోగలుగుతున్నారంటే కారణం వారికి తమ మతం పట్ల వున్న అభిలాష, మత సాంప్రదాయాలు విశ్వాసాలే కారణమేమో!

"అన్నట్లూ! శాంతా! అది వొకప్పుడు చర్చి బిల్డింగ్. Airport నుండీ వస్తుంటే సిలువ కొట్టొచ్చినట్లూ కనిపించేది. ఇప్పుడు దాన్ని పీకేసి దాని స్థానంలో temple కట్టారు అన్నాడు పాస్టర్ రామన్ చాలాసాదా సీదా అంశమన్నట్లూ. నా గుండెల్లోనీ తుపాకి గుండు, పేల్చినట్లైంది.

'చర్చిని టెంపుల్గా మార్చేశారా? నేను నమ్మలేకున్నాను. మన హిందూదేశంలో కూడా అలా జరగదే! కొన్ని హిందూ ఆలయాలు గతంలో మసీదులుగా మారాయని విశ్వసించే కొందరి ఆగడాల వలన కూలిన బాబ్రీ మసీదు చిచ్చు నేటికీ చల్లారలేదు ఇండియాలో! అలాంటి అలజడి యిక్కడి క్రైస్తవుల్లో కలగలేదా?!' అని అడిగాను ఆదుర్దాగా "అచ who cares! ఆ church కి వచ్చే సభ్యుల సంఖ్య పడిపోవడం తో church ఆదాయం పడిపోయి church maintain చేయలేక దాన్ని అమ్మి వేస్తే నా friend చవగ్గా దాన్నికొని temple గా మార్చాడు' అన్నాడు పాస్టర్ రామన్.

ఎందుకో కళ్లలో కన్నీరు ధారపాతంగా కారిపోతుంది. డాక్టర్ వెంకట్రామన్ వెనక్కు తిరిగి చూశాడు.

"కారు side అద్దం మూసేయండి. మంచు గాలి కొడ్తే కళ్లల్లో నీరు కారుతూనే వుంటుంది' అన్నాడు ఎంతో concern గా.

నా గుండె నాలో మండుతున్నట్లనిపించింది. 'ఈ తెల్లవారికి ప్రభువన్నా, క్రైస్తవ మతమన్నా ఎంత నిర్లక్ష్యభావం? ఈ దేశాలను క్రైస్తవ దేశాలుగా భావించే వారు వట్టి fools ' అనుకున్నాను. తర్వాత కొంత కాలానికి గుండెలో మంట చల్లారేలా 'నా గుండె నాలో మండుచున్నది దేవా!' అనే పాట వ్రాసుకున్నానొక అర్థరాత్రివేళ.

"మిమ్ములను వొక నదివాగు ప్రక్కని Hotel లో దింపుతాము. మా ఇంటికీ తీసికెళ్లేవాన్ని! కానీ మా ఆవిడకు ప్రస్తుతం health సరిలేదు. నా health అంతంతమాత్రమే! కానీ ఈ రోజు సాయంత్రం Teaకి మిమ్ముల్ను తీసికెళ్తాం. వెంకట్రామన్ దంపతులు కూడా వస్తారు" అన్నాడు పాస్టర్ రామన్గారు.

ఆ రోజు సాయంత్రం రామన్‌గారింట్లో ప్రొఫెసర్ దంపతులను కలుసుకున్నప్పుడే యేసుప్రభుని గూర్చి, రక్షణను గూర్చి 1977లో నా కడుపులో appendix చిల్లపడి బద్దలైనప్పుడు నన్నెలా ప్రభువు నాతో మాట్లాడి స్వస్థపరచాడో వివరంగా చెప్పాను. వారు నేను చెప్పిన దాంట్లో ఎంతమాత్రం ఆసక్తిని కనపరచలేదు. నన్ను చాలా నిరాశ ఆవరించింది. పైగా అక్కడి తెల్లవారి లోసుగులను గూర్చి వారి త్రాగుడు జీవితాన్ని గూర్చి, విచ్ఛిన్నమైన వారి వివాహ వ్యవస్థను గూర్చి, విడాకులను గూర్చి, విచ్చలవిడితనాన్ని గూర్చి వారి materialistic lifeను గూర్చిన కామెంట్లే ఎక్కువగా వినిపించారు నాకు. వారు మాటల్లో సత్యము కాబట్టి నేనేం మాట్లాడలేకపోయాను. భక్తి విషయంలో ఆచార సాంప్రదాయాల అనుసరణలో భారతీయులను మించిన వారెవరూ ఈలోకంలో లేరు. అలాగే మూఢభక్తి. అంధవిశ్వాసాలు. అనాచార అనుసరణ విషయంలో కూడా. మనమే మిన్న! అయితే క్రైస్తవ్యం స్త్రీలను విమోచించింది. 'సతి' మొదలైన దురాచారాలు, మనదేశంలో అలంకరించడం పరోక్షంగా క్రైస్తవ్యం ప్రభావమే. కడుపులో ఆడపిల్ల వుందని తెలుస్తానే గర్భంలోనే ఆ పిల్లను గర్భంలోనే హతమార్చే భ్రూణ హత్యలకు పాల్పడేవారికి మనదేశం పుట్టిల్లు కాదా?! ఈ రీతిగా ఏ దేశంలో అయినా సరే merits, demerits అనేవి వుంటాయ్. క్రైస్తవుల బ్రతుకులు బాగులేవు కాబట్టీ క్రైస్తవ్యమే వ్యర్థమైందని ఎలా చెప్పగలం? ఏ Bishop నో, క్రైస్తవ మత పెద్దనో, మల్టీమిలియనీర్ సువార్తికున్నో చూసి నా యందు విశ్వాసముంచమని యేసుప్రభువు చెప్పలేదు. "భూదిగంత నివాసులారా నావైపు చూసి రక్షణ పొందండి" అని వ్రాయబడింది. యేసుప్రభువులో ఏమైనా లోపం చూపగలరా? అని వారిని రోషంగా ప్రశ్నించాను. నా హృదయవేదనను ఎవ్వరికి చెప్పుకోను?!

వాదనలు వ్యర్థం! ప్రార్థనే ముఖ్యం! వాదనలు ముగించి నా motel కు చేరుకున్నాను. ఆ motel వొక నదిపాయప్రక్కనే వుంది. నదిలోని నీళ్లన్ని మొత్తం గడ్డకట్టి మంచుగా మారిపోయి వుంది. నా గదికిటికీ తలుపు తెరిస్తే నిర్మానుష్యమైన ఆ గడ్డకట్టిన నది కనిపించింది. ప్రక్కగదుల్లో మనుష్యులున్నారో లేదో కూడా తెలీదు.

అలా తదేకంగా గడ్డకట్టి ఘనీభవించిన నదినే చూస్తుంటే ఎందుకో గొప్ప depression హృదయంలో ప్రవేశించి తిష్టవేసుకుంది. 'ఎందుకు బ్రతకాలి? చనిపోతే మంచిదేమో!' అనిపించి వులిక్కిపడ్డాను. అది సాతాను తలంపు. చిన్నప్పుడు 2 సార్లు ఆత్మహత్యకు తలపడినా చనిపోలేదు. ఇప్పుడైతే దేవుడు నాకు భార్యాబిడ్డలను కూడా అనుగ్రహించాడు. ఎన్నో గండాలనుండి తప్పించాడు. నేనెందుకు చనిపోవాలి? ఏయ్! సాతానా! నిన్ను గద్దిస్తున్నాను. వెళ్లిపో!' అని ఆజ్ఞాపించాను. నా మనసు తేలిక పడింది. కొన్నిసార్లు వొంటరితనం అనే feeling కొందర్ని అకారణంగా ఆత్మ హత్యలకు ప్రేరేపించవచ్చు అనే విషయం గ్రహించానా రోజు. ఏదో ఓడిపోయిన feeling, పోగొట్టుకున్న feeling నా subconscience లో ఎక్కడో దోబూచులాడ్తున్నట్లు గ్రహించాను.

'అయినా వొక Church building అన్యుల temple గా మార్చబడితే నేనెందుకు feel కావాలి? ఆ church కి చెందిన సభ్యులు feel అవ్వాలి కానీ bloody fellows! ' అనుకున్నాను. అయినా ఈ కోపావేశాలు నాలో చచ్చే వరకూ, వుంటాయా? అవును! ఉప్పు, కారం తింటున్నంత కాలం వుంటాయేమో అనుకున్నాను. తర్వాత ఇండియాకు వచ్చింతర్వాత కూడా ఎక్కడ ధ్వజస్థంబం కనబడినా వెంటనే వెంకట్రామన్ దంపతుల రక్షణ నిమిత్తం ప్రార్థించేవాన్ని. 'నీవు నిజమైన దేవునివి గదా? నిన్ను నీవు వారికి ఋజువు చేసుకో!' అని దేవునికి బహు పౌరుషంగా సవాలు విసిరేవాన్ని.

రెండో సంవత్సరం కూడా కెనడా వెళ్లాను. వెంకట్రామన్ గారే వచ్చారు. రామన్ గారు రాలేక పోయారు. జబ్బుపడి తర్వాత చనిపోయారు. కానీ ఆ సాయంత్రం వెంకట్రామన్‌గారి సతీమణి వచ్చి నన్ను Motel లో కలుసుకున్నది.

"శాంతవర్ధన్‌గారూ! పోయిన సంవత్సరం మీరు వచ్చినప్పుడు యేసు ప్రభుని గూర్చి, మీ స్వస్థతను గూర్చే చెప్పారు. కానీ నేనంతగా పట్టించుకోలేదు. మీరు India వెళ్లిపోయింతర్వాత నేను చాలా జబ్బుపడ్డాను. ఎన్నో వైద్య చికిత్సలు పొందినప్పటికీ నా జబ్బు నయం కాలేదు. ఎంతో దీక్షతో నా భర్త కట్టించిన దేవాలయంలో, యిక్కడ గుజరాతీ వారు కట్టించిన యింకొక దేవతా మందిరంలో దీక్షతో ఉపవాస వ్రతాలుండి ప్రార్థించినా ఫలితం లేక పోయింది. మరణం తప్పదనుకున్నాను. నిజమైన దేవుడనే వాడే వుంటే అతడు, లేక ఆమె నన్ను స్వస్థపరచాలని వొకరాత్రి ఎంతో విరక్తితో అనుకొని పడుకున్నాను. గాఢంగా నిద్రపట్టింది. తెల్లవారుఝామున నాలుగు గంటల సమయంలో తెల్లని దుస్తులు ధరించిన Jesus నా పడక చెంతకు వచ్చి నన్ను ముట్టినట్లూ కలలో చూశాను. ఉదయం లేచి చూసేసరికి నా అస్వస్థత అంతా అదృశ్యమై పోయింది. నేను యేసుప్రభుని నమ్ముతున్నాను" అంది. నేను ఆశ్చర్యచకితున్నైయ్యాను. (సశేషం)

CONGRATULATIONS! **Wedding Bells**

**1**. Sake Samson with Swapna at Rekulakunta **2.** Divya with Ashok Kumar at Eepuru.
**3**. Sunil with Saraswathi at Ongole **4**. Harika with John Suresh at Kadapa



## ప్రభువునందు మృతులు ధన్యులు

**1.** శారా ఎలిజబెత్ – గంగూరు **2.** తుమ్మూరు రామశేషమ్మ (ఇందిర) – ఉయ్యూరు. **3.** మాస్టర్ ముద్దా షాలేమ్ విక్రాంత్‌పాల్ – కందుకూరు **4.** శ్రీమతి కిరణ్ ప్రసన్న – గిద్దలూరు **గమనిక :- పాఠకులు ఈ కుటుంబసభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. – ఎడిటర్.**

## 2009 నవంబర్ – బైబిల్ క్విజ్ సమాధానాలు

**విజేతలు : (1)** శ్రీమతి B. ఆనీమేరి, హైదరాబాద్ **(2)** శ్రీమతి S. ప్రేమలత, హైదరాబాద్ **(3)** శ్రీ B. జీవరత్నం, హైదరాబాద్ **(4)** శ్రీమతి C. విజయకుమారి, హైదరాబాద్

(1) సమరయ (**II** రాజులు 6:29) (2) ఎజ్రా, నెహెమ్యా (3) దస్తావేజులు వ్రాయటం (యెష 36:3) (4) 4,600 (యిర్మియా 52:30) (5) కెబారు నదీ ప్రదేశం (యెహె 1:1) (6) రోమా 16:22 (7) యోహాను 5:1-15 (8) 13 సం॥ **I** రాజు 7:1 (9) షిలోహు యెహోషువ 18:1 (10) 390 దినములు యెహె 4:5

## 2009 డిశంబర్ – బైబిల్ క్విజ్ ప్రశ్నలు

**(1)** నెమ్మది కలిగించేది ఏది? **(2)** ఎవరు వాడిపోతారు? **(3)** ఎవరి వణకుకు, మరణానికి విందు కారణమైంది? **(4)** జ్ఞానయుక్తంగా ఎవరు ఎవరికి మనవి చేశారు? **(5)** మృతులలోకం నుండి సౌలు రాజుకు ప్రత్యక్షమైన ప్రవక్త ? **(6)** నూతన యెరూషలేములోని దేవాలయపు గుమ్మములెన్ని? **(7)** దావీదు పిచ్చివాడుగా నటించిన గుమ్మం? **(8)** మన్రే అనగా అర్థం ఏమిటి? **(9)** వివాదాలు మాన్పుట ఎట్లు? **(10)** ప్రభువు ప్రార్థన ముందుగా ఎచ్చట బోధించబడింది?

మీ సమాధాన పత్రాలు డిశంబర్ 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి. మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు-522 004. ఇండియా.

## వధువు కావలెను

1. Japanese Software Company Pune లో Senior System Executive గా work చేస్తున్న క్రైస్తవ యువకునికి B.Tech/MBA/M.Tech/ MBBS చదివిన వధువు కావలెను. (ఎత్తు 5'.5") (S.S.M.K. - HYD).
2. వైశ్య కుటుంబమునకు చెంది I.T.I. (Electrician) చదివి Bussiness చేస్తున్న క్రైస్తవ యువకునికి వైశ్యకులానికి చెందిన యువతి కావలెను. (ఎత్తు 5'.10") (C.R.P. - N.K.R.).
3. B.A. చదివి చక్కని ఉద్యోగం చేస్తున్న క్రైస్తవ బోయకులానికి చెందిన వ్యక్తికి తగిన వధువు కావలెను (NAIDU-BETU).

## వరుడు కావలెను

1. M.Tech. Biotechnology మరియు Ph.D చదివిన క్రైస్తవ యువతికి విశ్వాసియైన వరుడు కావలెను. (ఎత్తు 5'.2" ) (D.P.-NLR).
2. 21 సం॥ కల్గిన క్రైస్తవ యువతికి విశ్వాసియైన వరుడు కావలెను. (M.V.U. - GNT).
3. B.Tech. చేసి MBA చేస్తున్న క్రైస్తవ యువతికి విశ్వాసియైన వరుడు కావలెను. (ఎత్తు 5'.3" ) (S.S.W. - HYD).

## ★ ★ ★ ★ ★ శుభసందేశ పరిచర్య వివరాలు ★ ★ ★ ★ ★

★ బిషప్ శాంతవర్ధన్‌గారు గుంటూరులో జరిగిన All night prayer లో (నవంబర్ 14) దైవసందేశమందించి వచ్చిన వందలాదిమందికి వ్యక్తిగత ప్రార్థనలు చేశారు. అయ్యగారి ప్రార్థనల వల్ల మేలు పొందిన పలువురు యిచ్చిన అద్భుతసాక్ష్యాలు విని సభ్యులు ఎంతగానో ఆనందించి ప్రభువును మహిమ పరచారు. డా॥ జేకి గారి ఆధ్వర్యంలో సంగీత విభావరి జరిగింది.

★ నవంబర్ 7 సాయంత్రం సికింద్రాబాద్ Y.W.C.A. లో జరిగిన శుభసందేశ అద్భుతఘడియ మహాసభలో దైవజనులు శాంతవర్ధన్‌గారు దైవసందేశమందించి 3రోజులు హైదరాబాద్‌లో హోటల్ యాత్రినివాస్‌లో వుంది అనేకమంది మన అద్భుతఘడియ కార్యక్రమ T.V. ప్రేక్షకుల నిమిత్తం ప్రార్థించారు. ఈ సభకు మాజీ మోటర్ వెహికల్స్ ఇన్స్‌పెక్టర్ శ్రీ D.L. మూడిగారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా తమ జీవితాలలో అద్భుతాలు పొందుకున్న హింధూ, ముస్లీం, క్రైస్తవ జంటలు యిచ్చిన సాక్ష్యాలు మహాద్భుతకరంగా దేవుని మహిమ పరచే విధలుగా నిలిచాయి. డా॥ జేకి గారి అద్భుత సంగీత సారథ్యంలో కుమారి షామిలి, శ్రీమతి వినోలియ హరిబాబు గారు ప్రేక్షకులను ఆత్మీయ సంగీత ప్రవాహంలో వోలలాడించారు.

★ పశ్చిమ గోదావరి జిల్లా నందిగూడెంలో జరిగిన ఆల్‌నైట్ ప్రేయర్‌కు పాస్టర్. పౌలన్నగారు ఆహ్వానించగా డా॥ శాంతవర్ధన్‌గారు వారి బృందంతో పాల్గొని దైవ ప్రస్తుతి చేసి దివ్యదైవ సందేశాన్ని అందించారు. డా॥ జేకిగారి ఆధ్వర్యంలో శ్రీమతి హరి ప్రభృతులు సుమధుర క్రైస్తవ గీతాలు గానం చేశారు. ఈ సభలో ప్రఖ్యాత సామాజిక వేత్త, సువార్తికురాలు, రచయిత్రి శ్రీమతి నీనా శాంతిగారు 2010 అద్భుతఘడియ క్యాలెండర్లను విడుదలచేశారు. టెక్నికల్ డైరెక్టర్ శ్రీ విజ్జిగారు సాంకేతిక సహకారాన్ని అందించారు.

★ నవంబర్ 21 (మూడవ శనివారం) విజయవాడలో జరిగిన మహిమాన్విత సభలో దైవజనులు శాంతవర్ధన్‌గారు దైవసందేశాన్నిచ్చి ప్రత్యేకప్రార్థనలు చేశారు. సంగీత దర్శకులు డా॥ జేకిగారి ఆధ్వర్యంలో శ్రీమతి విమల ప్రసాద్, శ్రీమతి వినోలియ ప్రభృతులు సుమధుర క్రైస్తవ గీతాలను గానం చేశారు.

ఈ రీతిగా రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల పరిచర్య జరిగించిన దైవజనులు శాంతవర్ధన్‌గారు ఈశాన్య రాష్ట్రాల్లో సభలు జరిగించే నిమిత్తం తమ బృందంతో చివరి వారంలో కలకత్తా మీదుగా నాగాలాండ్ రాష్ట్రానికి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యాటన వివరాలు వచ్చే సంచికలో.




# బాలజ్యోతి క్రిస్మస్ బహుమతి



సైమన్ పోస్టాఫీసులో పనిచేస్తాడు. అతని పని సరియైన అడ్రసులేక బట్వాడా చేయబడని ఉత్తరాలను పరిశీలించి వాటిని పంపాల్సిన చిరునామాలు అసమగ్రంగా లేకున్నా కనుగొని వారికి పంపడం, అలా సాధ్యపడకపోతే ఆ ఉత్తరాలను Dead Letter Box లో సీల్ చేసి పడేయడమే.

ఆ వారం బట్వాడా చేయబడని ఉత్తరం వొకటి అతని చేతికందింది. ఆ ఉత్తరాన్ని వొక అనాధబాలిక పరలోకమందున్న Jesus కు అని అడ్రస్ వ్రాసి వేసింది.  కుతూహలంతో అతడా ఉత్తరాన్ని చదివాడు. దాని సారాంశమిదే!

'డియర్ జీసస్! మా Daddy ని నీ దగ్గరకు పిలుచుకున్నావని Mummy చెబుతోంది. క్రిస్మస్ పండుగ వచ్చేస్తోంది. అది నీ Birthday నే కాదు నా Birthday కూడా. అమ్మకు జబ్బుగా వుంది. పనికిపోవడంలేదు. నా Birthday కు ఈసారి బట్టలు కొనలేను అంది. నీవే Jesus ను అడుగు పంపుతాడు అంది Mummy. మా Class Teacher రోజ్‌లిండ్ చాలామంచిది. మా Class లో పోయినవారం letter writing నేర్పింది. మా friend కు letter వ్రాయటానికి వొకపోస్ట్‌కార్డ్ కావాలంటే ఆ ఇంగ్లీష్ టీచర్ ఫ్రీగా తెచ్చి యిచ్చింది. మా Stalls స్కూల్లో ఆ టీచర్ అందరికంటే చాలా మంచిది. Jesus! నాకు క్రొత్తబట్టలు, బూట్లు పంపించు. అలాగే స్వెట్టర్ కూడా. ఇక్కడ చాలా చలిగా వుంది. పరలోకంలో ఎలాగుంది? మా Daddy కి అక్కడ మంచి స్వెట్టర్ వుందావేసుకోవడానికి? నీ అడ్రసు సరిగానే వ్రాశాననుకుంటున్నాను. నీవు పరలోకంలో వున్నావని Mummy చెప్పింది. అందుకే Jesus in Heaven అని letter వ్రాస్తున్నాను. Thanks అని ముగించిందా అనాధబాలిక ప్రిన్సీ.

ఆ ఉత్తరం చదివిన సైమన్‌కు ఎంతో జాలనిపించింది. Roselind టీచర్ సహాయంతో ఆ అమ్మాయి అడ్రసు కనుక్కున్నాడు పోస్టల్ ఉద్యోగి Simon. అనాధబాలిక ప్రిన్సి విధవరాలైన తల్లితో వొక సగం కట్టిన ఇందిరమ్మగృహంలో స్వర్ణాంధ్రనగర్‌లో నివసిస్తోంది. అసంపూర్తిగా వున్న ఇంటిపైన టార్పాలిన్ మాత్రం కప్పివుంది. Simon డిసెంబర్ 24వ తేది అర్ధరాత్రి ఆ ఇల్లు వెదుక్కుంటూ వెళ్లి ఇంటిబయటే వొక అట్టపెట్టె వుంచి తెలతెలవారుతుండగా దూరం నుండీ లాంగ్‌కోట్ వేసుకొని మఫ్లర్‌తో మొహం కప్పుకొని చల్లని వేకువఝాము చలిలో వేచియుండగా ఏడేండ్ల ప్రిన్సి ఉదయాన్నే ఇంటి నుండి బయటికి వచ్చి అట్టపెట్టె చూసింది.

అట్టపెట్టెపై To ప్రిన్సీ From జీసస్ అనే మాటలు చదివి గబగబా అట్టపెట్టె తెరచి లోపల వున్న స్వీట్లు బిస్కెట్ పాకెట్లతో పాటు తనకు సరిగ్గా సరిపోయే 2 గౌన్లు, బూట్లు, వాళ్ల Mummy కి చీరలుండడం చూసి బిగ్గరగా యిలా కేకవేసింది.

'మమ్మీ! జీసస్ నాకు పార్సెల్ పంపించాడు. బిస్కెట్లు, స్వీట్లు, బూట్లు, సాక్సులు, గౌన్లు నీకు చీరలు కూడా heaven నుండీ పంపించాడు. Jesus is a Good God' అని అరవటం ప్రారంభించింది. వాళ్లమ్మ గబగబా బయటికొచ్చి ఆ అట్టడబ్బా చూసింది. అందులో శాంతక్లాజ్ వుండే క్రిస్మస్ గ్రిటింగ్ కార్డు కూడా అట్టపెట్టెలో పెట్టి వుంది.

'Mummy జీసస్ ఎవరితో పంపించాడు ఈ gifts ని శాంతాక్లాజ్‌తోనా?' అని అడిగింది అమాయకంగా చిన్నారి ప్రిన్సీ.

---



# ఆదర్శదంపతులు మరియు-యోసేపు

– శ్రీమతి ఫ్రాన్సీ

పరిశుద్ధకన్యను ప్రధానం చేసుకున్నాడు యవ్వనస్థుడైన యోసేపు. అయితే ఆమె తన ప్రమేయంలేకనే గర్భం ధరించిందని విని దిగ్భ్రాంతి నొందాడు. మతాచారం ప్రకారం ఆమెను రాళ్లతో కొట్టి చంపించవచ్చును. కనీసం ఆమెను గూర్చి బట్టబయలుచేసి నలుగురిలో నవ్వుల పాలుచేయవచ్చు. కానీ నిజమైన ప్రేమ అన్నిటిని నమ్ముతుంది. అన్నిటికీ తాళు కుంటుంది. అమర్యాదగా నడవదు. స్వప్రయోజనమును విచారించుకొనదు. త్వరగా కోపపడదు. అపకారమును మనసులో వుంచుకొనదు. కావున ప్రతి స్థలమందు పురుషులు కోపమును సంశయమును లేనివారై పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెను (1తిమోతి 2:8).

యోసేపు స్వతహాగా నీతిమంతుడు. అందుకే మరియకు ఏ కీడు కలుగకుండా ఆమెను రహస్యంగా విడనాడగోరాడు. కానీ స్వప్నంద్వారా సత్యాన్ని గ్రహించి గర్భవతియైన భార్యకెంతో సపరిచర్యలు చేశాడు. ఎంతో సంయమనంతో వ్యవహరించి యేసుప్రభువు జన్మించేవరకు మరియనతడు కూడలేదు. ఎంతో నిగ్రహంతో దైవభయంతో వ్యవహరించాడు. ప్రపంచంలో అంతవరకూ పరిశుద్ధాత్మ శక్తివలన కన్యగర్భం ధరించిన వైనం అంతవరకూ చరిత్రలో లేకున్నా దేవుని దూత వలన సందేశం అందుకున్న కన్యమరియ ఆ సత్యాన్ని విశ్వసించింది. వొక పిరికి దానివలె భయపడిపోయి దేవుని చిత్తానికి తిరుగుబాటుచేయలేదు. కన్యమరియ తనపై అపనింద పడుతుందేమో అని భయపడక దేవుని చిత్తం తన జీవితంలో జరగడానికే వొప్పుకుంది. ప్రధానం చేసుకున్న యేసేపు వొకవేళ విడనాడినా దేవుని కొరకు ఆ మాత్రం త్యాగం చేయలేనా అనే దృక్పథాన్నే చూపింది. తాను దేవుని చిత్తానికి లోబడినందున అన్నితరములవారు తనను ధన్యురాలంటారని విశ్వసించింది. ఆమె పరిశుద్ధమైన కన్యక! దేవుని దయకు ప్రాప్తురాలైంది. తన కన్యాత్వన్ని కాపాడుకొని దేవుని కుమారునికి జన్మనిచ్చి దానిని బట్టి ఆమె అతిశయించలేదు. అందరూ తనను పూజించాలని కూడా అభిలషించలేదు. ఇతరులతో సమానంగా మేడగదిలో కనిపెట్టి పరిశుద్ధాత్మతో నింపబడింది.

# మీరు దీవించబడి, లక్షలాదిమందికి ఆశీర్వాదకారకులుగా వుండేమార్గాలు

★ రూ. 10 వేలు పంపివొక అద్భుతఘడియ T.V. కార్యక్రమాన్ని sponsor చేయండి. మీ కుటుంబం ఫోటో పంపితే అది కూడా కార్యక్రమంలో చూపడం జరుగుతుంది.

దీనివలన మీరు, మీ బిడ్డలు, మీ బిడ్డల బిడ్డలు దైవాశీస్సులు పొందడమే కాకుండా ఈ T.V. కార్యక్రమాల ద్వారా రక్షింపబడి, ఉజ్జీవింపబడే లక్షలాది మందికి మీరు ఆశీర్వాద కారకులుగా వుంటారు.

★ మీ బిడ్డలను మన అద్భుతఘడియ young partners plan (యువతా పథకం) లో మీ బిడ్డలను చేర్చి పరిచర్య నిమిత్తం 2 వేల రూపాయలను (రెండు కంతులలో సైతం కట్టవచ్చు) పంపి మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోండి. ఆ బిడ్డల 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, పుట్టినతేది, చదువు యితర వివరాలు మాకు వ్రాసి పంపండి.

★ Good News Messengers వారి House of Hope అనాథశరణాలయంలోని వొక బిడ్డను నెల, నెలా రూ. 600/- లు పంపడం ద్వారా పోషించండి.

★ అద్భుతఘడియ T.V. క్లబ్ మెంబర్లుగా చేరి నెల నెలా రూ.100/-లు, రూ.200/-లు, రూ.500/-లు, ..... యిలా దేవుడు మిమ్మును ఆశీర్వదించి ప్రేరేపించిన కొలది పంపి సేవకు సహకరించి దైవాశీస్సులు పొందండి.

Good News Messengers వారి 12 రకాల
పరిచర్యలకై మీ బ్యాంకు డ్రాఫ్టులు Good News Messengers పేరుమీద క్రింది అడ్రస్‌కు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్,**
**గుడ్‌న్యూస్ మెసెంజర్స్, 222 కన్నావారితోట 4వ లైన్,**
**గుంటూరు - 522 004.**

---

**అత్యవసర ప్రార్థనా అక్కరలకు ఫోన్లు (0863) 2354536, సెల్ : 9848113886**

**పట్టుదలతో ఆసక్తిగా ప్రార్థించండి**

★ హైదరాబాద్, గుంటూరు, విజయవాడ నగరాలలో మన ప్రార్థనా మందిరాలకై విస్తారమైన స్థలము, నిధులను దేవుడనుగ్రహించునట్లు

★ త్వరలోనే శాంతవర్ధన్‌గారి కార్యక్రమాలు ఇంగ్లీష్‌లో వెలువడునట్లు

★ శాంతవర్ధన్‌గారు వారి కుటుంబ సభ్యులు, ఎల్షద్దాయ్ చర్చీల పాస్టర్లు వారి కుటుంబాలు, ఎల్షద్దాయ్ సంఘాల సభ్యులు, అద్భుతఘడియ T.V. క్లబ్ సభ్యులు, youngpartners వారి అక్కరల నిమిత్తం ప్రార్థించండి.

---

# అద్భుతఘడియ 2010 క్యాలెండర్లు సిద్ధంగా వున్నాయి ! త్వరపడండి!

Good News Messengers వారి 12 రకాల పరిచర్యల నిమిత్తం, క్రిస్మస్ సందర్భంగా అనాథబిడ్డల, నిరుపేదల సహాయార్థం సిద్ధంచేసిన 2010 సంవత్సర నూతన క్యాలెండర్లు అద్భుతంగా, పంచరంగుల గెటప్‌తో, ఉద్దీపన కలగజేసే ఫోటోలతో, బహుగా ఉజ్జీవింపజేసే లేఖన భాగాలతో సిద్ధంగా వున్నాయ్. నేడే మీరు M.O. పంపి క్యాలెండర్లను పొంది క్రిస్మస్ - నూతన సంవత్సర కానుకగా వాటిని మీ బంధుమిత్రులకిచ్చి వారి ప్రశంసలను అందుకోండి. అంతకుమించి దైవాశీస్సులను పొందండి. ఈరీతిగా పేదలకు, అనాథలకు మన పరిచర్యలకు, పరోక్షంగా సహాయపడి సంతోషించండి. మీకు మా నిండుకృతజ్ఞతలు.

## పరిచర్యకోసం

**రూ. 500/- లు పంపి (పోస్టేజితోసహా) 15 కేలండర్లు పొందుకోండి**
**రూ. 350/- లు పంపి (పోస్టేజితోసహా) 10 కేలండర్లు పొందుకోండి**
**రూ. 200/- లు పంపి (పోస్టేజితోసహా) 5 కేలండర్లు పొందుకోండి**
**ఒక్క కేలెండర్ మూల్యం 30 రూపాయలు పోస్టేజి రూ. 20/-లు అదనం**

M.O. పంపటానికి మా అడ్రస్ :
**శ్రీ విక్రాంత్ వర్ధన్**
**C/o. బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్**
**222 కన్నావారితోట 4వ లైన్,**
**గుంటూరు - 522 004.**
**ఫోన్ : (0863) 2354536**
**సెల్ : 9848113886**

## బైబిల్ టీచర్

అంశం : **యేసుప్రభువెందుకొచ్చాడీలోకానికి?**



కూర్పు : **డా॥ ఎమ్మెస్ ఎస్వీ**



**1. పాపులను రక్షించుటకు** ( I తిమోతి 1:15) **2. పాపములను తీసివేయుటకు** ( I యోహాను 3:5) **3. నశించినదాని వెదకి రక్షించుటకు** (లూకా19:10) **4. ప్రతివానిని వాని దుష్టత్వము నుండి మళ్లించుట వలన వారినాశీర్వదించుటకు** (అపో.కార్య 3:26) **5. అపవాది క్రియలను లయపరచుటకు** (I యోహాను 3 :8) **6. పరిచారముచేసి అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమర్పించుటకు** ( మత్తయి 20:28) **7.** (a) **బీదలకు సువార్తను ప్రకటించడానికి** (b) **చెరలోనున్న వారికి విడుదలను** (c) **గ్రుడ్డివారికి చూపును కలుగునని ప్రకటించుటకును** (d) **ప్రభుహితవత్సరము ప్రకటించుటకును** ( లూకా 4:18-19) **8. భూమిమీద అగ్ని వేయడానికి** ( లూకా 12:49-53)

### యేసుప్రభువు ఎందుకోసం రాలేదు?

**1. పరిచర్య చేయించుకోవడానికి రాలేదు** (మత్తయి 20:28) **2. ప్రాణం కాపాడుకోవడానికి రాలేదు** (మత్తయి 26:47-54; 10:21) **3. తీర్పు తీర్చడానికి తీర్పరిగా రాలేదు** (లూకా12:14). **4. సమాధిలోనే వుండి పోవడానికి రాలేదు** (యోహాను 10:18).

## ధర్మ సందేహాలు - వాక్య సమాధానాలు

*ప్రశ్న : ఒకరిద్దరు కన్నులు తెరచే ప్రార్థించడం నేను చూశాను. అలా చేయడం వాక్యానుసారం కాదు గదా?! ఆ ప్రార్థనలు పైకి పోవుగదా?!*

సమాధానం : మన ఏకాగ్రత (Concentration) చెడకుండా వుండేలా మాత్రమే మనం మన సౌకర్యం నిమిత్తమే కన్నులు మూసుకొని ప్రార్థిస్తాం. కన్నులు మూసుకొని ప్రార్థిస్తేనే దేవుడు వింటాడని లేకుంటే వినడని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. యేసు ప్రభువు కన్నులు పైకెత్తి ప్రార్థించాడు. **(యోహాను 11:41)**, ముఖ్యంగా విశ్వాససహితమైన ప్రార్థన అవసరం.

## హాస్యవల్లరి



ఒక అడవిలో ఇద్దరు క్రైస్తవులు ప్రగాఢ దీక్షతో ప్రార్థిస్తుంటే దేవుడు ప్రత్యక్షమై మీకేం కావాలో కోరుకొమ్మన్నాడట. ఒకడైతే ముందు ప్రక్కవాని వద్దకు వెళ్లి వానికేం కావాలో కనుక్కుని రమ్మన్నాడట. అలాకుదరదని దేవుడు చెప్పడంతో వాడు చాలా సతమతమైపోయి చివరికి ప్రక్కవాడు ఏం కోరుకుంటే దానికి రెట్టింపుగా (doulbe) అదే ఈవి తనకు దయచేయబడాలని కోరాడట. ఆమాట విన్న రెండవవాని గుండె గుభేలుమంది. తాను 10 ఎకరాల పొలం కోరితే ప్రక్కవానికి 20 ఎకరాల పొలం, వొక కారు కావాలంటే ప్రక్కవానికి 2 కార్లు ఆటోమాటిక్‌గా వెళ్లిపోతాయే అని బాగా ఆలోచించి 'దేవా! నాకేమి వద్దుకానీ నా రెండుకళ్లలో వొక కన్ను గ్రుడ్డికన్ను చేసెయ్' అని కోరుకున్నాడట. అంటే ప్రక్కవాని 2 కళ్లూ పోవాలనే కుళ్లు కోరిక. అంటే అర్థం తనకేందక్కక పోయినా సరే ప్రక్కవాడికి మాత్రం లేశమైనా దక్కకూడదనే నేటి అనేకమంది క్రైస్తవుల అసూయ స్వభావానికి ఈ కథ అద్దం పడ్తోంది. క్రైస్తవులకు క్రైస్తవులే విరోధులు. పచ్చగా వుంటే ఓర్వలేరు. పది అర్జీలు పెట్టి ఎలాగైనా ప్రక్కవాన్ని కూలదోయాలనుకుంటారు. అందుకే క్రైస్తవ సమాజం ఎప్పుడూ అధోగతిలోనే వుంటుంది.

## స్థానిక జాతీయ, అంతర్జాతీయ వార్తలు

- ★ గుంటూరు జిల్లా దాచేపల్లిలో గృహంలో దాచిన డిటోనేటర్లు పేలి 12 మంది దుర్మరణం పాలయ్యారు. స్థానిక S.I. శ్రీరమేష్ గారిని సస్పెండ్ చేశారు.
- ★ కర్నాటకలోని B.J.P. ప్రభుత్వం కుప్పకూలబోయి కొంతలో తప్పించుకుంది. గనుల ఘనాపాటి, పర్యాటకశాఖమంత్రి శ్రీ గాలి జనార్ధన్‌రెడ్డి డిమాండ్లకు ముఖ్యమంత్రి ఎడ్యూరప్పతలవొగ్గక తప్పలేదు.
- ★ బొంబాయి నగరంలో ఉగ్రవాదులదాటికి పరోక్షంగా సహకరించిన ఇద్దరు పాకిస్థానీ జాతీయులను ఇటలీలో అరెస్ట్ చేయడం జరిగింది.
- ★ పార్లమెంట్ సభ్యుడు డా॥ Y.S. జగన్ Greater Hyderabad ఎలక్షన్లలో చివరి 2 రోజులు కాంగ్రెస్ తరపున ప్రచారం చేశారు. T.D.P.కి కాంగ్రెస్ కన్నా వొక్క స్థానం ఎక్కువొచ్చినా తాను తన పదవికి రాజీనామా చేస్తానని ముఖ్యమంత్రి శ్రీరోశయ్యగారు ప్రకటించారు.
- ★ శ్రీ సచిన్ టెండూల్కర్ అంతర్జాతీయ క్రికెట్‌లో 30 వేల రన్నులు సాధించి వొక అరుదైన రికార్డు నెలకొల్పారు.

## డా॥ శాంతవర్ధన్‌గారిచే హైదరాబాద్‌లో శుభసందేశసభ












## దైవజనులు శాంతవర్ధన్‌గారిచే గుంటూరులో ఆల్‌నైట్ ప్రేయర్




















## ఈ మాసం బాప్తిస్మాలలో కొన్ని






చెన్నై G.R.T. గ్రాండ్ బిజినెస్ 5 స్టార్ హోటల్లో అక్టోబర్ 26వ తేది బిషప్ డా॥ శాంతవర్ధన్‌గారిచే
డా॥ పద్మ రేచల్, డా॥ సహాయ ఇన్య శేఖర్‌ల వివాహం జరిగించబడింది



ALS సర్టిఫికెట్లు పొందినవారిలో కొందరు



అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886

## అద్భుత ఘడియ T.V. కార్యక్రమాలు



| ప్రతి సోమవారం | ప్రతి మంగళవారం | ప్రతి బుధవారం | ప్రతి శుక్రవారం |
|---|---|---|---|
| ఉదయం గం. 6-30 ని.లకు | ఉదయం గం. 6-30 ని.లకు | ఉదయం 7 గంటలకు | రాత్రి 8 గంటలకు |
| శుభవార్త T.V. ఛానెల్లో | ఆరాధన T.V. ఛానెల్లో | City కేబుల్ ద్వారా ప్రకాశం జిల్లాలో | T.V. ఛానెల్లో |

To

Regd. No.: GTR/58/2009
RNI. No.: APTEL/2008/26593

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 6th Line, GUNTUR - 522 004.